లంచం తీసుకుంటూ పట్టుబడిన మత్స్యశాఖ అధికారి ఠాగూర్ రూపేందర్ సింగ్ 6

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

ఆశా వర్కర్లకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి
• సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు 4

సూర్యాపేట శనివారం 20-07-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 146 పేజీలు: 4 వెల: రూ.1/-

# వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

- గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కెసిఆర్
- రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమమల, పొన్నం, శ్రీధర్ బాబు



పెద్దపల్లి,జూలై19( నిజం చెపుతాం న్యూస్ )

గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.





## గ్రూప్-2 పరీక్షలు వాయిదా

### ఆగస్ట్ నుంచి డిసెంబర్‌కు వాయిదా వేస్తూ నిర్ణయం

హైదరాబాద్,జూలై19( నిజం చెపుతాం న్యూస్ )

: గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ సర్కార్ వాయిదా వేసింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించాలని మొదట నిర్ణయించగా నిరుద్యోగుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో పరీక్షల తేదీలను మార్చింది. డీఎస్సీ పరీక్షలు జులై 18నుంచి ఆగస్టు 5వరకు ఉండటం వెంటనే గ్రూప్-2పరీక్షలు ఉండడంతో అభ్యర్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో పలు ధర్నాల అనంతరం పరీక్షలను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు.గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు.ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్థరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## పెద్దవాగుకు భారీ గండి

- వరద ఉధృతికి కొట్టుకుపోయిన పశువులు
- కొండలు, గుట్టలపై తలదాచుకున్న ప్రలు
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- చర్ల వద్ద తాపేరుకు వరద ఉధృతి
- అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం

భద్రాద్రి కొత్తగూడెం,జూలై19( నిజం చెపుతాం న్యూస్ )

భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో

ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో పంట దెబ్బతింది. పలు గ్రామాల ప్రజలు కొండలు, ఎత్తయిన భవనాల్లో రాత్రంతా తలదాచుకున్నారు. ఏం జరుగుతుందో తెలియక పరుగులు తీశారు. గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో సహాయక చర్యలకు వీలు లేకుండా పోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద చేరడంతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గురువారం 20 అడుగులు వద్ద ఉన్న వరద.. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి 24.5 అడుగులకు చేరింది. గోదావరికి ఎగువ ప్రాంతంలో ఉన్న పేరూరులో ఉదయం 9 గంటలకు 40.86 అడుగులు నమోదైంది. ఇంద్రావతి, పేరూరు వైపు నుంచి వరద భద్రాచలం గుండా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో ప్రమాద స్థాయికి వరద చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 43 అడుగులు వరద వస్తే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. 48 అడుగులకు వస్తే రెండు, 53 అడుగులకు వస్తే మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు. గోదావరి ప్రాంతంలో వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.



## మూడేళ్లలో పాఠశాలలు మరింత బలోపేతం

### ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్,జూలై19( (( నిజం చెపుతాం న్యూస్ )

వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీ ల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి‘ అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## విస్తారంగా వర్షాలు

### తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వానలు

### విశాఖ జిల్లాను వదలని వర్షాలు



హైదరాబాద్/విశాఖపట్టణం, జూలై19( నిజం చెపుతాం న్యూస్ )

తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతం లో వాయుగుండంగా కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఇవాళ, రేపు ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శనివారం ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చు. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్‌అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.

## జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దుదాం




–రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

పార్వతీపురం జులై 19 (నిజం చెపుతాం ప్రతినిధి) :

మన్యం జిల్లాను జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు,సమన్వయం,ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి విస్తృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు మరియు సభ్యులు గొండుసీతారాం లు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సారధ్యంలో

బాలలు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురించి జిల్లాలో బాలలతో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలైన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, పోలీసు శాఖ, విద్యా శాఖ,ఎక్సైజ్ శాఖ,సాంఘిక సంక్షేమశాఖ,పంచాయత్ రాజ్, మున్సిపల్ శాఖ,సమాచార,పౌర సంబంధాల శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,వైద్య,ఆరోగ్య శాఖ,రైల్వే మొదలగు శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు సారధ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు,అలాగే చేపట్టవలసిన నియంత్రణ చర్యలు వివరించడం జరిగింది,ఈ సందర్భంగా మెడికల్ షాప్స్ మరియు మద్యం దుఃఖాణాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసము అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని,కొంతమంది రాష్ట్ర మంత్రులుతో కమిటీ వేసి చర్చలు, నియంత్రణ చర్యలు కోసం ప్రనాళి కలు రూపొందించడం జరిగిందని తెలిపారు.డ్రగ్స్ నియంత్రణ కోసం మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు,డీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పాఠశాలలు,కళాశాలలు,వివిధ పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అధిక శాతం అధికారులు కోరడం జరుగుతుందని తెలిపారు,అలాగే విద్యా శాఖ,పోలీసులు,సెబ్ అధికారులు వీటి నిర్మూలనపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు,రైల్వే శాఖాధికారులు గవర్నమెంట్ రైల్వే పోలీసు అధికారుల సమన్వయంతో పిల్లలతో మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తుల ములాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు,అలాగే ఔషద నియంత్రణాధికారులు మత్తును కలిగించే వివిధ ఔషదాలను పిల్లలకు అమ్మకుండా కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు,సమాచార పౌర సంబంధాల శాఖాధికారులు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల పిల్లల భవిష్యత్ ఏ విధంగా ఛిద్రం అవుతుందో డాక్యుమెంటరీలు రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచిస్తున్నట్లు చెప్పారు,ఇటువంటి సమీక్ష సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లలకు చక్కని ఫలితాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్టు అప్పారావు,సీతారాం లు చెప్పారు.

## ముంపు ప్రాంతాలను సదర్శించిన ఎమ్మెల్యే నాయకర్



పోడూరు/నరసాపురం. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజవర్గం వేముల దీవి వెస్ట్ లో సర్దుకొడప,వడ్డే వారి మెరక, కాపులకొడప , చిన్నమైనవానిలంక ముంపు గ్రామాలను నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్,టిడిపి ఇంచార్జి పొత్తూరి రామరాజు శుక్రవారం సందర్శించారు. అనంతరం వేములదీవి పడమర చిన్నమైనవానిలంకలో దుర్గాదేవి గుడి వద్ద బోజనం విరామం అనంతరం చిన్నమైనవానిలంక వంతెన ని పరీక్షించి తక్షణం దాని శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చౌటుప్పల్,జులై19 (నిజంచెపుతాం):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ ఇచ్చిన మాట ప్రకారం గురువారం 2లక్షల రూపాయల రుణమాఫీని చేస్తూ నిర్ణయం తీసుకొని అమలు చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్న విషయంలో భాగంగా చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమ దిశగా పాలన సాగిస్తూ జూలై 18 నుండి రైతులకు రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశారని అన్నారు.ు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జువ్వి నరసింహ,మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్,సీనియర్ నాయకులు వల్లబోతు బుచ్చయ్య,ఊదరి ఇస్తారి,ఐతరాజు శ్రీనివాస్,వంగూరి సురేష్,ఐతరాజు శ్రీకాంత్,ఊదరి రవి, దాసరి శివ,బద్రి ఉపేందర్,దాసరి శివాజీ,ఊదరి ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వాహనాలు తనిఖీ



డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుంటే వాహనాలు సీజ్– జిల్లా రవాణా శాఖాధికారి

పార్వతీపురం జులై 19, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ మధ్య కాలంలో ప్రయాణికులతో ప్రయానిస్తున్న సరుకు రవాణా వాహనములు మరియు ఆటో రిక్షా/మాక్స్ కాబ్ లు అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తూ రోడ్ ప్రమాదాలకు గురి అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం, జిల్లా రవాణా శాఖ గత మాసం రోజులుగా అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆటో రిక్షాలను ప్రత్యేక తనిఖీలను నిర్వహించి, ప్రయాణికులతో ప్రయానిస్తున్న సరుకు రవాణా

వాహనములు మరియు అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న ఆటో రిక్షా/ మాక్స్ కాబ్ లు లపై కేసులు పెట్టి అపరాధ రుసుమును వసూలు చేయడమైనది. మరియు వాహన పత్రాలు లేని కొన్ని ఆటో రిక్షాలను సీజ్ చేయుట జరిగింది.

ప్రత్యేక తనిఖీలలో భాగంగా జిల్లా రవాణా శాఖాధికారి ఆదేశాల ప్రకారం ఈ దిగువ రవాణా శాఖ తనిఖీ బృందం మరియు పార్వతీపురం %=ుజ% డిపో సిబ్బంది సహకారంతో కునేరు సెంటర్ రోడ్లో ప్రత్యేక ఉమ్మడి తనిఖీలను నిర్వహించి అధిక ప్రయాణికులతో ప్రయాణిస్తున్న 6 వాహనాలపై (ఆటో రిక్షా మరియు యితర వాహనాలు) పై కేసులు పెట్టి సుమారు 22 వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయుట జరిగింది. మరియు అధిక ప్రయాణికులతో ప్రయానించుట వలన కలిగే రోడ్ ప్రమాదాలపై వాహన డ్రైవర్స్ కు అవగాహన కల్పించుట జరిగింది. ఈ రోడ్ ప్రమాదం వలన కలిగే కుటుంబ యజమాని మరణం వలన ఆ కుటుంబం చిన్నాభిన్నం అవడమే కాకుండా అన్ని విధాల నష్ట పోతుందని తెలియ చేయడం జరిగింది.జిల్లాలో అధిక ప్రయాణికులతో ప్రయాణం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మరియు ఫిట్నెస్ సర్టిఫికేట్ లేకుండా వాహనములను నడపడంపై ప్రత్యేక తనిఖీలు విరివిగా జరుగును కావున జిల్లాలో ప్రయాణికులతో వెళ్ళే వాహనధరులందరూ వాహన పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించరాదని మరియు వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ తో ప్రయాణించ వలసిందిగా జిల్లా రవాణా శాఖాధికారి కోరడమైనది తద్వారా రోడ్ ప్రమాదాలను నివారణకు సహకరించవలసినదిగా తెలియచేయదమైంది.

## మన్యం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.మాధవరెడ్డి, ఐపియస్ .




శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం.

ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం.

పార్వతీపురం, జూల్కె 19, (నిజం చెపుతాం ప్రతినిధి) :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇంతకుమునుపు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా పనిచేసిన విక్రాంత్ పాటిల్, ఐపియస్ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్.వి.మాధవరెడ్డి,ఐపియస్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి,ఐపియస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మొదటగా ఏఆర్ సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించి,తదుపరి వేద మంత్రోచ్చారణల నడుమ బాధ్యతలు చేపట్టినారు, పూరోహితులు ఆశీస్సులు అందజేశారు. అదనపు ఎస్పీ డా . ఓ. దిలీప్ కిరణ్ ,పార్వతీపురం %ూణఙూ% సునీల్ షరోన్,ఐపిఎస్ , పాలకొండ %ూణఙూ% జి.వి.కృష్ణా రావు స్వాగతం పలికి, పుష్పగుచ్చాలుతో అభినందనలు తెలియచేసారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలోని మిడియాతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా రావడం తనకు చాలా సంతోషంగా ఉందని,పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి, ఉప–ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి అందరిసహకారంతో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.జిల్లాలో గిరిశిఖర ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు నివారణ,అక్రమ మద్యం నివారణ,నాటుసారా నివారణ, గంజాయి రవాణావంటి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. జిల్లాలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంద్వారా ప్రజలు అందజేసే సమస్యలను తెలుసుకొని చట్టపరంగా పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. జిల్లాను ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటూ ,జిల్లా యంత్రాంగం, పోలీసు సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం అని మరియు మీడియా వారు తమ వంతు సహాకారం అందించాలని కోరుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా . ఓ. దిలీప్ కిరణ్ ,పార్వతీపురం %ూణఙూ% సునీల్ షరోన్,ఐపిఎస్ , పాలకొండ %ూణఙూ% జి.వి.కృష్ణా రావు, ఎస్బి సిఐ సిఎచ్.లక్ష్మణరావు,డిసిఆర్బీ సీఐ బి.ఎం.డి.ప్రసాద్, ,పార్వతీపురం పట్టణ, గ్రామీణసిఐలు కృష్ణారావు, రవికుమార్,జిల్లా సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు,డిపిఒ,ఎస్బీ,డిసిఆర్బి విభాగాల సిబ్బంది జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బర్రెలను కోల్పోయిన పేద రైతును ఆదుకోవాలి



పీసీసీ ప్రధాన కార్యదర్శిలీ పోత్నక్ ప్రమోద్ కుమార్‌లిలీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 19(నిజం చెపుతాం)

విద్యుత్ షాక్ వల్ల మూడు బర్రెలు మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయిన పేద రైతు కట్ల యాదగిరి గారిని ఆదుకోవాలని అధికారులతో ప్రజా ప్రతినిధులతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు, శుక్రవారం భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ బాహర్ పేట సమీపంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిన బర్రెలను సంఘటన జరిగిన ప్రాంతంలో రైతు కట్ల యాదగిరితో కలిసి పరిశీలించి రైతును పరామర్శించడం జరిగింది. బర్ల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కుమార్తె ప్రజ్ఞా రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్

మిర్యాలగూడ ప్రతినిధి జులై 19 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ టౌన్ నందిపాడు బైపాస్ రోడ్డు జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్సీ ఎం.సీ. కోటిరెడ్డి, పిఏ కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, కేతిరెడ్డి ప్రజ్ఞరెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా బంధుమిత్రుల నడుమ జరిగినది. ఈ కార్ర్యమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారు,వారి వెంట కౌన్సిలర్లు, సురకారపు ఉదయ్ భాస్కర్,మలగం రమేష్, కర్నె గోవింద్ రెడ్డి, యం.డి ఖాదర్ ,అమృతం సత్యం, ఉబ్బపల్లి మధు, మరియు సైదిరెడ్డి,అల్లాని రమేష్,రేపాల రమేష్,కోల వెంకన్న, కూనల గోపాలకృష్ణ, మన్నెం లింగారెడ్డి,మెరుగు సంజయ్, వేముల దుర్గారావు,కోల నాగరాజు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## 108 అంబులెన్స్ లో మహిళా సుఖ ప్రసవం




ఆసుపత్రి వైద్యులు కాదన్నారు కానీ అంబులెన్స్ లోనే కాన్పు నిర్వహించిన అంబులెన్స్ సిబ్బంది

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 19(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని నివసిస్తున్న నిండు గర్భిణి ప్రసవం కోసం భువనగిరి జిల్లా ఆసుపత్రికి ఉదయం 5:30 సమయంలో తీసుకురావడం జరిగింది, మూడో కాన్పు కోసం శాంతి అనే నిండు గర్భిణీ ఆసుపత్రికి రాగానే పరీక్షించిన వైద్యులు రక్తహీనత తక్కువగా ఉన్నదని చెప్పి గాంధీ హాస్పిటల్ కి వెళ్లాలని సూచించారు. పేషంట్ యొక్క బంధువులకు భువనగిరి 108 అంబులెన్స్ కు సమాచారం అందించి వెంటనే వెళ్లాలని సూచించడం జరిగింది. తక్షణమే అక్కడ చేరుకున్న 108 సిబ్బంది ని అంబులెన్స్ లోకి తీసుకొని గాంధీ హాస్పిటల్ కు తరలిస్తున్న సమయంలో కేవలం 5 కిలోమీటర్లు ప్రయాణించగానే పగిడిపల్లి దగ్గరికి రాగానే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని అక్కడే ఆపి 108 అంబులెన్స్ లోనే మహిళకు సుఖ ప్రసవం చేయడం జరిగింది. మూడవ కాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.మెరుగైన చికిత్స కోసం మళ్లీ జిల్లా ఆస్పత్రికి తరలించడం జరిగింది తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్టు తెలిపారు.సమయ స్ఫూర్తితో అంబులెన్స్లో కాన్పు నిర్వహించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారువైద్యులుహాస్పిటల్లో కాన్పు నిర్వహించినందుకు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం ముట్టడి



%××% విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దాకా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఉద్యమాలు ఆగవు%××

% మిర్యాలగూడ ప్రతినిధి జులై 19 (నిజం చెపుతాం)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రేపు ఉదయం ఆర్డిఓ కార్యాలయంను ముట్టడించాలని విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ముట్టడికి గల కారణాలు నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ 1.సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, దుప్పట్లు,బట్టలు, ట్రంకు పెట్టెలు,ప్లేట్లు అందించాలని, 2.బకాయిలో ఉన్న మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని 3.ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధీ పార్కు స్కూల్ నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని 4.ప్రభుత్వ పాఠశాలలో అధిక బడ్జెట్ నిధులను కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని 5.ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి అధిక ఫీజులను నియంత్రించాలని మొదలగు డిమాండ్లతో జులై 20న, మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పత్రిక ప్రకటన తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమంకు విద్యార్థి సంఘాలతో పాటుగా విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసి ందిగా మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

## పేకాట స్థావరాలపై పోలీస్ రైడ్ ఐదుగురు అరెస్ట్

**మిర్యాలగూడ ప్రతినిధి జూలై 19 (నిజం చెపుతాం)**

తేదీ 19.07.2024 రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు ఐలాపురం గ్రామ%శీ% లోని గ్రామపంచాయతీ పక్కనగల ఖాళీ స్థలంలో కొంతమంది పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో యుక్తంగా రైడ్ నిర్వహించగా ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుబడి చేసి వారి నుండి 4200 నగదు, 2 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేయనైనది

## దేశంలో ఎక్కడా లేని విధంగా 2 లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది



మునుగోడు 19 (నిజం చెబుతాం): స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏకకాలంలో రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని పిసిసి ప్రధాన కార్యదర్శులు చారకొండ వెంకటేశ్, పున్న కైలాష్ నేత అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద సీఎం కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 లక్షల రైతుల కుటుంబాల కన్నీళ్లు తుడవడానికి సీఎం రేవంత్ కంకణ బద్దులై అయి వున్నారని ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలుపుకున్న ఘనచరిత్ర సీఎం రేవంత్ రెడ్డిది అని, చరిత్రలో సువర్ణ అధ్యయనం కానున్నదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు చారకొండ వెంకటేష్, పున్న కైలాశ్ నేత బట్టు జగన్ యాదవ్, బాలకృష్ణ నేత, రాంబాబు నాయుడు, దర్శ సతీష్, కూరాకుల శీను, సాయి ప్రకాష్, పాతపల్లి నరసింహ, బుచ్చిరెడ్డి, శంకర్ నాయక్, రాపోలు వాసు, మల్లేషు, రవికుమార్, మున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## పైన ఉన్న మా చెరువులో నింపకుండా కింద ఉన్న మీ చెరువులను నింపడం సరికాదు -ఖమ్మం కాంగ్రెస్ లీడర్ల ద్వంద వైఖరిని మానాలి-ఏఐకేఎఫ్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 19(నిజం చెపుతాం). అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకే ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున ఈ రోజు మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి , మిర్యలగూడ పందిర్ల పల్లి చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ యాదగిరిపల్లి , మిర్యాలగూడ పందిర్ల చెరువు విస్తీర్ణం 600 ఎకరాలు ఉంటుంది. నీళ్లు లేక చెరువు ఎండిపోయింది ఈ చెరువు కింద నీళ్ల ఆధారంతో యాదగిరిపల్లి, మిర్యాలగూడ, బాధలాపురం, రుద్రారం, లక్ష్మీపురం గ్రామ శివరుల పంటభూములన్నీ నీటి ఆధారంతో సాగు చేయబడుతున్నవి అని అన్నారు. అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు ఈ చెరువుకి సాగర్ ఎడమ కాలువ నుండి ప్రత్యేకమయినా కాలువ లేక నీళ్లు చెరువులో నింపుకునే పరిస్థితి లేదన్నారు. హాలియ నుండి రావులపెంట వరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ పక్కన ఉన్న గ్రామాలలో ఎన్నో చెరువులు ఉన్నాయి ఈ చెరువులల్లో నీళ్లు లేక భూగర్భ జాలాలు అడుగంటిపోయిన జిల్లా ప్రజాప్రతినిధులు గాని, జిల్లా ఉన్నంతాధికారులు గాని ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. నల్లగొండ జిల్లా, సూర్యాపేట జిల్లాలలో ఉన్న ఏ ఒక్క చెరువులు, కుంటలు నింపకుండా పెద్దదేవులపల్లి నుండి తూములను అన్నిటిని మూసివేసి రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులను కాపలా పెట్టి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కి నీళ్లు తరలించడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రములోని అన్ని జిల్లాల ప్రజలను ఒకేతీరిగా చూడాలని ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిదులను కోరినారు. పక్షపాతం లేకుండా సాగర్ నుండి సూర్యాపేట జిల్లా చివరి వరకు ఉన్న చెరువులు, కుంటలను నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీళ్లతో నింపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరినారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ప్రజల త్రాగునీరు కోసం ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చోరువచూపాలి అన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువకి పై భాగంలో ఉన్న చెరువులు కుంటలు నింపకుండా కింద భాగంలో ఉన్న పాలేరుకి నీళ్లు తరలించడం సరైన ఆలోచన కాదన్నారు. ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన పక్షపాత ధోరణితో ఎప్పుడు ఇదే విధానాన్ని పాటిస్తున్నారని అన్నారు. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల రైతులని, ప్రజలని ఒకేవిధంగా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు పార్టీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భరత్ పాల్గొన్నారు...

## వీటి థియేటర్ నుంచి స్మశాన వాటిక వరకు డ్రైనేజీ ని క్లీన్ చేయాలి -సిపిఐ.



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 19(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణం రాంనగర్ లో సిపిఐ పార్టీ నిర్మాణ శాఖ సమావేశం వలపట్ల వెంకన్న గారి అధ్యక్షతన జరిగిన ది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ రాంనగర్ లో డ్రైనేజీ వ్యవస్థ లోపు పిస్టిగా ఉన్నదని పక్కనే వీటి థియేటర్ ఆనుకొని పెద్ద డ్రైనేజీ ప్రవహిస్తున్నది ఆ డ్రైనేజీ మొత్తం చెత్తచెదారం తో పూడిపోయి ఉన్నదని వారన్నారు. అసలే వర్షాకాలం కావడంతో నీరు ప్రవహించక మురుకు నీరు బాగా నిలువగా ఉన్నాయని ఆ మురికి నీరు మీద దోమలు ఆలట వలన ఆ దోమలు పక్కనే ఉన్నటువంటి ప్రజలకు మీద ఆలి కుట్టడం వలన విష జ్వరాలు వస్తున్నాయని వారన్నారు వెంటనే మున్సిపాలిటీ పాలకవర్గం అధికారులు స్పందించి వీటి థియేటర్ నుండి స్మశాన వాటిక వరకు పెద్ద డ్రైనేజీని మొత్తం పూటిక.తీసి అందులో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని బయటకు వేసి ప్రజల ఇబ్బందులు కాపాడాలని వారన్నారు కొంతమంది ఇప్పటికీ కిరాయి ఇండ్లలో ఉంటున్నారు వారందరినీ ప్రభుత్వ అధికారులు వార్డులో పూర్తిస్థాయిలో పరిశీలన చేసి కిరాయి ఇండ్లలో ఉన్న వారిని గుర్తించి వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లలో అవకాశాలు కల్పించాలని వారన్నారు కొత్త రేషన్ కార్డులు వృద్ధాప్య పెన్షన్స్ వితంతు పింఛన్లు వికలాంగుల పింఛన్లు బె షరతుగా ఇవ్వాలని వారన్నారు ఈ ఆవేశంలో ఎస్కే రహీం వల్లపు దాసు శ్యామ్ ఎస్.కె పాషా నాగు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన బ్రిడ్జి నిర్మించాలి




-ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటులకు వైద్య సదుపాయాన్ని కల్పించాలి

సిపిఎం పోరుబాటలో డిమాండ్

వలిగొండ జూలై 19 (నిజం చెపుతాం)

మండలంలోని వర్కట్ పల్లి గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని, గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్ పల్లి నుండి పొద్దుటూరుకు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం పొద్దుటూరు, వర్కట్ పల్లి గ్రామాల ప్రజలతోపాటు వందలాది మంది రైతాంగం తమ పంట పొలాలకు వెళుతుంటారని ధర్మారెడ్డిపల్లి కాలువకు చెందిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారిందని ఒకవైపు గోడ మొత్తం కూలిపోయి దీని మీదుగా ప్రయాణం చేసేవారు ఎప్పుడు కాలువలో పడిపోతారో తెలియని పరిస్థితి వస్తుందని అనేకమంది రైతులు తమ ధాన్యాన్ని ఈ బ్రిడ్జి ద్వారా తీసుకుపోవడానికి రాకపోకలు సాగిస్తారని ఎలాంటి ప్రమాదం జరగకముందే ముందస్తుగా ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు, కుక్క కాటుకు వైద్యం అందక చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అనేకమంది రైతులు పంట పొలాల్లో పాముకాటుకు ఈ మధ్యన గురై తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని వెంటనే వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని అదే విధంగా హాస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, చేగూరి నరసింహ, రొండి మల్లేశం, గోగు కిష్టయ్య, చేగూరి రాములు, రైతులు మీసాల మల్లయ్య, ఏర్పుల అశోక్, మీసాల రవీందర్, రొండి ఐలయ్య, బంగారు నర్సింహ, పల్లెర్ల శ్రీకాంత్, మీసాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మరో 5 కొత్త స్వచ్ఛంధ కార్యక్రమాలు ... ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 19 (నిజం చెపుతాం

ఈరోజు రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలి మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణ కోసం , కాలుష్య నియంత్రణ చేయాలని .. యాదద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభం అయ్యాక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవికాలం లో ఉష్ణోగ్రతలు తగ్గించాలి అదే విధంగా పర్యావరణం కాపాడుకోవాలి అని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యత కూడా మిల్లర్స్ వారే చూసుకోవడం జరుగుతుంది .. అలాగే నాటిన ప్రతీ మొక్క నీ జియో టాగింగ్ ద్వారా మొక్కలను మున్సిపాలిటీ పర్యవేక్షించడం జరుగుతుంది .... అదేవిధంగా ఆగస్టు 1%ర్% నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నియంత్రించడం జరుగుతుంది ... ప్లాస్టిక్ కవర్లు అమ్మే వ్యాపారులకు ఆగస్టు 1వ తారిఖ్ వరకు గడువు ఇవ్వడం జరుగుతుంది ... ఆగస్టు 1 వ తేది నుంచి ఆగస్టు 15వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలను ముసివేయించడం జరుగుతుంది .. ఆగస్టు 15 తరువాత మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.. అదేవిధంగా రాబోయే ఆగస్టు 15 , 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ నందు దాదాపు 10 వేల మంది విద్యార్థులతో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది... ఈ కార్యక్రమంలో ఆర్డీవో , ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు...

## విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతి

తిరుమలగిరి( సాగర్) జులై 19( నిజం చెపుతాం) .భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తిరుమలగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు 250 విద్యార్థులతో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నుండి పెండింగ్లో ఉన్న బకాయాలను మరియు మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని పేద విద్యార్థులు చదువుతున్న ఎస్టీ,బీసీ కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాలకు సొంత భవనం లేక కడుతున్నామని పేరుతో మూడు సంవత్సరాలు కాలయాపన చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు అధికారులు అలాగే బీసీ బాయ్స్ హాస్టల్ కి సొంత భవనం లేక అద్దె భవనంలో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని ప్రభుత్వం మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని అధిక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఓటు హక్కు ఉన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నది కానీ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వేరువేరు ప్రాంతాల నుండి బస్సులో వస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ ఇవ్వాలని అదేవిధంగా లక్షలాది విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తింటున్నారు దాని ఆధారంగా మెనూపెంచి మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కోరుతూ తక్షణమే మెస్ బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో విద్యార్థి సంఘాల ద్వారా ఉద్యమాలు చేయక తప్పవని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నం ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లపు బ్రహ్మం, కాష్మోళ్ల శివ, పసుపులేటి నితిన్, మోహన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## అబద్దాల హరీష్ రావు రాజీనామా చేయాలి



టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం జులై 19 (నిజంచెపుతాం):స్వాతంత్ర భారతదేశ చరిత్రలో ఏకకాలంలో రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని శుక్రవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ 75 లక్షల రైతుల కుటుంబాల కన్నీళ్లు తుడవడానికి సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి,కంకణ బద్దులై ఉన్నారని ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలుపుకున్న ఘనచరిత్ర సీఎం రేవంత్ రెడ్డిది అని,చరిత్రలో సువర్ణ అధ్యయనం కానున్నదని పేర్కొన్నరు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ రెండుసార్లు సీఎం అయినా కానీ రైతులకు మేలు చేయలేదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నాశనం చేశారని రైతులని మోసం చేశారని రాజకీయ లబ్ధి కోసం రైతులకి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాల్ విసిరిన హరీష్ రావు మాట మిద నిలబడి రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల రూపాయల కోట్లతో రైతు రుణమాఫీ చేసి ప్రజల మన్నలను పొందారని వారికి ఉద్యమకారుల,రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు చారకొండ వెంకటేష్,పున్న కైలాశ్ నేత,బాలకృష్ణ నేత,రాంబాబు నాయుడు,దర్శ సతీష్, కూరాకుల శీను, సాయి ప్రకాష్, పాతపల్లి నరసింహ,బుచ్చిరెడ్డి, శంకర్ నాయక్, రాపోలువాసు, మల్లేషు,రవికుమార్,మున్నా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణ ఎమ్మార్పీఎస్ లక్ష్యం




వర్గీకరణ సాధనకై వచ్చే నెల 9న హలో మాదిగ ఛలో ఢీల్లి

జంతర్ మంతర్ వద్ద వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ చేయుట కొరకు ఆందోళనలు

మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షుడు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 19(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి కార్యకర్తల సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ముఖ్య అతిథులుగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ..దేశంలో మాదిగ మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు.గత 10 సంవత్సరాల క్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వస్తే వంద రోజులలో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మాదిగలను మోసం చేసిందని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి వర్గీకరణ అంశాన్ని మాట్లాడకుండా మోసం చేస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉంటున్నారని జాతి వెనుకంజలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని మాదిగలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన మాదిగల సత్త చాటుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సంద్ర పల్లి వెంకటయ్య,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్,మేధావుల ఫోరం డాక్టర్ రాజమౌళి, డాక్టర్ మల్లేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గెలువయ్య,ఏ దాసి మోహన్ మంచాల యాదగిరి బోట్ల శంకర్, క్యాసగల్ల రమేష్,బూసి మహేష్,బొట్ల శీను, భైరపాక నాగరాజు,సంఘీ స్వామి,రంగాపురం స్వామి,వడ్లకొండ శ్రీకాంత్,గుర్ర మహేందర్ కుమార్,రాష్ట్ర నాయకులు,మహిళా విభాగం అధ్యక్షులు కార్యదర్శి,వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పి హెచ్ సి డాక్టర్ ను సన్మానించిన గ్రామీణ వైద్యులు



తుర్కపల్లి, జులై 19(నిజం చెపుతాం) :

మండల కేంద్రంలోని పిహెచ్ సి డాక్టర్ సుధీర్ రెడ్డి కి జిల్లా స్థాయి ఉత్తమ డాక్టర్ అవార్డు రావడంతో ఆయనను శుక్రవారం గ్రామీణ వైద్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, గ్రామీణ వైద్యులు బొమ్మెర్ల శ్రీనివాస్, ప్రకాష్ నాయక్, డాక్టర్ శ్రీవాత్సవ్, సి హెచ్ ఓ రాజయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ సన్మానించిన బిజెపి పార్టీ నాయకులు



19 జూలై నకిరేకల్ ( నిజం చెప్తాం )భారతీయ జనతా పార్టీ నకిరేకల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నకిరేకల్ కు కొత్తగా రూరల్ సీఐ గ వచిన కొండల్ రెడ్డి గారిని సన్మానించిన పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్ గౌడ్ బి జే కే యం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయన్న గౌడ్ గారు పట్టణ సీనియర్ నాయకులు వనం వేణు గారు పట్టణ ప్రధాన కార్యదర్శి పందాల సైదులు ఉపాధ్యక్షులు కాడింగు నాగరాజు నర్సింగ్ రామకృష్ణ నాగరాజు తదితర పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు బట్టలు దుప్పట్లు అందించాలి




ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ డిమాండ్

మిర్యాలగూడ ప్రతినిధి జులై 19 (నిజం చెబుతాం)

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయంలో ఎండిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న నిరుపేద కుటుంబా విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడువుస్తున్నా ఇప్పటివరకు నోట్ పుస్తకాలు బట్టలు దుప్పట్లు ఇవ్వకపోవడం తో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో సంక్షేమ హాస్టల్ విద్యార్థులను పట్టించు కోని అన్ని హాస్టళ్లకు శానిటైజర్, దోమల బెడద, వైద్యాధికారులు సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం సోమవారం వరకు హాస్టల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు బట్టలు దుప్పట్లు అందించకుంటే జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్వో ఆర్డీవో ఆఫీస్ లముందు నిరాహార దీక్షలకు పూనుకుంటాము. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు కృషి చేయాలని పెద్ద మధ్యతరగతి విద్యార్థుల తరఫున పక్షాన డిమాండ్ చేయడం జరిగింది.

దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న మిర్యాలగూడ డివిజన్ నాయకులు మనీ నాయక్ గణేష్ అరుణ్ సిపాయి రవి నుమాన్ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధోల్ మైసమ్మ19వ వార్షిక బోనాలోత్సవ వేడుకలు ప్రారంభం



ౌటుప్పల్,జులై19 (నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి 65 పై గల శ్రీశ్రీశ్రీ ఆంధోల్ మైసమ్మ తల్లీ దేవాలయం 19వ వార్షికోత్సవ బోనాల మహెూత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అనవాయతీ ప్రకారం మొదటి రోజు శాలివాహనులు పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను,డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం బోనం కుండలో వండిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. శాలివాహనులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.ఈ బోనాల వేడుకలు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు సిలువేరు వెంకటేష్,గౌరవ అధ్యక్షుడు మల్కాజిగిరి బాబు,ఉపాధ్యక్షుడు మల్కాజిగిరి నరసింహ మాజీ ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, సిలువేరు కాశయ్య, మల్కాజిగిరి రమేష్, సిలువేరు అంజయ్య, మల్కాజిగిరి అంజయ్య,సిలువేరు యాదయ్య,మల్కాజిగిరి పాపయ్య,సిలువేరు నరసింహ,మల్కాజిగిరి మల్లేష్,చిలువేరు బుచ్చయ్య,మల్కాజిగిరి శ్రీశైలం,గంగాధరి గణేష్, మల్కాజిగిరి నరసింహ,చిలువేరు బాలయ్య,మల్కాజిగిరి గిరివర్ధన్,సిలివేరు మధు,మల్కాజిగిరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ అంటూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసింది బిబిజెపి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 19(నిజం చెపుతాం).

రైతులకు రైతు భరోసా సొమ్ము ఇవ్వకుండా రుణమాఫీ చేస్తున్నాము అని చెప్పి రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులతో కలసి పాలాభిషేకం పేరుతో సంబరాలు చేస్తూ 11 లక్షల మంది రైతులను మోసంతో అసలు నిజాలను పక్క ద్రోవ పెట్టడం విడ్డురంగా ఉంది ఒక లక్ష రుణాలకు అసలు మరియు వడ్డీ కలిపి వేయాలసిండది పోయి కేవలం ఋణ మాఫీ చేస్తున్నాము అని చెప్పడం శోచనియంగా ఉందన్నారు రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలబడవన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షకార్యదర్శిలు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, చిలుకూరి శ్యామ్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మొదాల అశోక్, మేడి నవీన్ లు పాల్గొన్నారు.

## రైతులను రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నర్సింహ

సంస్థాన్ నారాయణపురం,జులై19 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముద్దంగుల నరసింహ్మ.అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రైతంగానికి ఒకే సమయంలో రుణమాఫీ 2 రెండు లక్షలు మాఫీ చేసింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం రైతుల పక్షపాతిగా రైతు రాజ్యాన్ని నిర్మిస్తూ నేడు రైతులకు ఋణ విముక్తి కల్పించి రైతుల బాగు కోసం పనిచేస్తుందని తెలియజేశారు.భారతదేశంలో మొట్టమొదటిసారిగా 2 రెండు లక్షల రుణమాఫీ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.రుణమాఫీ చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖకు,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల ఫోటోఎగ్జిబిషన్ పోస్టర్ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,జులై19 (నిజంచెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 26,27,28 తేదీల్లో జరగబోయే ఫోటో ఎగ్జిబిషన్ ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్లో జరగబోయే ఫోటో గ్రాఫర్ల పండగ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎగ్జిబిషన్ కు చౌటుప్పల్ మండలం నుండి అధిక సంఖ్యలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్,మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలు గౌడ్,గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్,చంద్రశేఖర్ చింతల గణేష్,మెట్టు రామచంద్రారెడ్డి, ఉడుగు రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగాపురం కాటంరాజు గౌడ్, తమ్మకొండ నవీన్, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం ఋషి,సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, కందగట్ల కృష్ణ, భారత మధు, పగడాల శంకర్, దేశగొని రాజు,నల్లంకి మహేష్,కందగట్ల శంకర్, ఎలక రాజు నరేష్, లక్కు సత్తి, నాని,వనం రాజేష్, చిదుగుల నవీన్, జాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

• **సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో

జూలై 19(నిజం చెపుతాం)

ఆశ వర్కర్లకు ప్రభుత్వం పరీక్ష పెట్టే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. శుక్రవారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ ఆశా వర్కర్స్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు ఏళ్ల తరబడిగా గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు పరీక్ష పెట్టే విధానాన్ని రద్దు చేయాలని పెరుగుతున్న ధరలు అనుకూలంగా పారిపోషకాలు పెంచాలని ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పారితోషకాలు చెల్లించాలని గతంలో సమ్మె సందర్భంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని అర్హులైన ఆశ వర్కర్స్ కు ప్రమోషన్లు కల్పించాలని అధికారుల వేధింపులు రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసగోని లలిత జిల్లా నాయకులు రంగ సంతోష మండల అధ్యక్షురాలు జ్యోతి నాయకులు చంద్రకళ అనిత శోభ అరుణ సుజాత పావని అనిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు అందని జీరో కరెంట్ బిల్




మునుగోడు 19 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రంలోని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గృహ జ్యోతి పథకం. జీరో కరెంట్ బిల్లు. అనేక మంది అర్హులకు అందడం లేదు ప్రజా పాలన దరఖాస్తులను చేసినప్పుడు పొర పాట్లతో కొందరు ఈ స్కీం దూరమవగా.ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం ప్రజా పాలన పోర్టల్లో అప్లోడ్ చేసి సమయంలో మీటర్ నంబర్లను తప్పుగా వేయడం లేదా స్కీం అసలు దరఖాస్తు చేసుకోలేదన్నట్లుగా నాట్ అప్డేట్ నమోదు చేయడంతో అర్హులకు స్కీం అందడం లేదు లబ్ది దారుల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించిన అమలుకు నోచుకోవడం లేదు ఎన్ని సార్లు ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న ప్రజా పాలన పోర్టల్లో ఎడిట్ ఆప్షన్ ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం అవుతుందని అధికారులు చెబుతున్నారు ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి 0 జీరో బిల్ ఎడిట్ అప్షన్ ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాం...

## కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారి కూతురు ప్రజ్ఞా రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరైన నల్లమోతు , తిప్పన



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 19 (నిజం చెపుతాం)

ఈ రోజు మిర్యాలగూడ టౌన్ నందిపహాడ్ బైపాస్ రోడ్డు జే.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్సీ ఎం.సీ కోటి రెడ్డి గారి పీ.ఏ కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారి కూతురి మొదటి పుట్టినరోజు వేడుక ఘనంగా అంగరంగ వైభవంగా బంధుమిత్రుల నడుమ జరిగినది. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే %a% బి.ఆర్.ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జ్ గౌ. శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు గారు మరియు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి గార్లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వారి వెంట దామరచర్ల తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ధనావత్ లచ్చు నాయక్, అశోక్ కుమార్, సైది రెడ్డి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి



ప్రభుత్వానికి చేనేత కార్మికుల విజ్ఞప్తి

సంస్థాన్ నారాయణపురం జూలై 19 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత సహకార సంఘంలో చేనేత కార్మికులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఈ యొక్క సమావేశంలో చేనేత కార్మికులు తీసుకున్న బ్యాంకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం చేనేత పరిశ్రమ తాము నేసిన వస్త్రాలు అమ్ముడుపోక బీదరికం అనుభవిస్తున్నారు.బ్యాంకు రుణాలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు.బ్యాంకు వాళ్లు లాయర్ నోటీసులు పంపించడం వలన కార్మికులు ఆందోళన చెందుతున్నారు.కావున తమ యొక్క బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే గతంలో ఉన్నటువంటి త్రిబుల్ స్కీం,నూలు సబ్సిడీ,చేనేత భీమా,చేనేత కార్మికులు వృద్ధులకు కొత్త పింఛన్లు,మొదలగు పథకాలన్నీ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఏలే అశోక్,సింగం కృష్ణ,గుర్రం సత్యనారాయణ,గంజి రాములు,దోనాల శ్రీను,దోర్నాల దాసు,దోర్నాల సత్యనారాయణ,ఎలే యాదగిరి,విడం వెంకటేశం,కర్నాటి నరేష్,చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా రైతు రుణమాఫీ వేడుకలు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**




చౌటుప్పల్,జులై19 (నిజంచెపుతాం):

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు గ్యారెంటీలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ యావత్ రైతంగానికి ఏకకాలంలో రుణమాఫీ 2 లక్షలు రూపాయలను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రకటించడం తెలిసిందే. ప్రజల కోసం నిరంతరం రైతుల పక్షపాతిగా రైతు రాజ్యాన్ని నిర్మిస్తూ నేడు రైతులకు ఋణ విముక్తి కల్పించి రైతుల బాగు కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలిపారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో పేద వర్గాల కోసం ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు ఇవ్వనుంది అని తెలియజేశారు.దేశ చరిత్రలో ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,ఉబ్బు వెంకటయ్య,కాసర్ల శ్రీనివాస్,కొయ్యడ సైదులు,గుండు మల్లయ్య,కేతరాజు అచ్చయ్య,పాలమాకుల యాదగిరి,బొంగు జంగయ్య,నల్ల నరసింహ,ఏంఏ ఖయ్యూం,మాచర్ల సంతోష్,దేప రాజు, బొబ్బిళ్ళ మురళి ఉప్పునూతల నరసింహ, మాధగోని శేఖర్ గౌడ్,ఊదరి నరసింహ,పందుల రాజేష్,ఢిల్లీ శేఖర్ రెడ్డి,పెద్దగోని రమేష్, బండమీది వెంకటేష్,చామకూర రాజయ్య,ఊదరి యాదయ్య,బోరేం వెంకటరెడ్డి,బుడిగే ఆనంద్,పాశం శ్రీను,గుండు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన దుబ్బటి శేఖర్ ను ఘనంగా సన్మానించిన బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు



చౌటుప్పల్,జులై19 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గా దెబ్బటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు స్వర్ణలత దేవుని చిత్రపటం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం గురించి వివరించి మీకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుర్యానారయణ, సత్యనారయణ, ముత్యాలు,లక్ష్మి,శాంతి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీస్ అధికారికి,వీడుకోలు సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 19(నిజం చెపుతాం)

భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ లక్ష్మణ్ కానిస్టేబుల్స్ విజయ్ వీరారెడ్డికి వీడుకోలు సమావేశం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఏఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య హాజరై, మాట్లాడుతూ..ఉద్యోగం చేస్తున్న ప్రతి అధికారి బదిలీపై వెళ్లక తప్పదని, పనిచేసే సందర్భంలో ఇతర అధికారులతో కలిసి పని చేసిన అనుభవం జ్ఞాపకాలు ఉంటాయని, వారు చేసిన మంచి నలుగురు చెప్పుకుంటారని అన్నారు. అనంతరం బదిలీ అయిన వారికి పూలమాల శాలువాకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అండాలు,ఏఎస్సై బత్తిని రాములు,నుస్రత్ అలీ, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి,వేదవతి, లక్ష్మయ్య,ఉమెన్ కానిస్టేబుల్స్ రజియా,రజిత,సునిత,ప్రియాంక కానిస్టేబుల్స్ హరికృష్ణ రాజశేఖర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ప్రజా పాలన సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి -ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు

పెన్ పహాడ్ జూలై 19 నిజం చెబుతాం:



గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు కొరకు మహాలక్ష్మి పథకం గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత కలిగి ఉంది మంజూరు కాని వాళ్లు తగు జిరాక్స్ పేపర్లు తీసుకొని పెన్ పహాడ్ ఎంపీడీవో కార్యాలయము నందు నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవ కేంద్రం యందు మంజూరు కొరకు ఎడిట్ చేయించుకోవాలని పెన్ పహాడ్ ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు ఈ మేరకు శుక్రవారం నిజం న్యూస్ తో మాట్లాడుతూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కొరకు దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, చివరి నెల కరెంటు బిల్లు, తీసుకురావాలని అదేవిధంగా మహాలక్ష్మి పథకం గ్యాస్ రూపాయలు 500 సబ్సిడీ మంజూరు కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన రేషన్ కార్డు, ఎల్పిజి ఐడి నెంబర్ ఉన్న గ్యాస్ పాసుబుక్కు జిరాక్స్, ప్రతిని తీసుకురావాలన్నారు. పైన పేర్కొన్న వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న వారి మొబైల్ తీసుకురావాలని అదే మొబైల్ కు ఓటిపి వస్తుందని అట్టి ఓటిపి నెంబర్ ద్వారా ప్రజాపాలన పోర్టల్ యందు చేసుకున్న పథకం మంజూరి కొరకు వివరములు ఎడిట్ చేసి అప్లోడ్ చేయబడుతుందని ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు వివరించారు...

## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం



సూర్యాపేట్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్య క్రమంలో భాగంగా లిలిలి సూర్యాపేట్ మున్సి పాలిటి పరిధిలోనీ 25 వార్డు లో చెట్టు నాటిన ఆకుల కవిత లవ కుశ దంపతులు 25 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోడి శివ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నేత

యాట వెంకన్న ఎన్ ఎస్ యు ఐ టౌన్ వర్కిన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వాడు ఆఫీసర్ ఇండ్ల మనోజ్ మోడల్ శబరి మేడ బోయిన నాగరాజు వైరు వెంకన్న వేణు వార్డు జవాన్ కమురుద్దీన్ %=జూ% నూకల విజయ వెలుగు వాణి వార్డు మున్సిపాలిటీ సిబ్బంది

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం లో బీరువా బహుకరణ



పెన్ పహాడ్ జూలై 19 నిజం చెపుతాం:

మండలం కేంద్రం లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు .12000/ విలువైన బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఇన్చార్జి ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ చదివిన పాఠశాలను ఉపాధ్యాయుల ను గుర్తుంచుకొని పాఠశాలకు చేదోడు వాదోడుగా తమ వంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చినటువంటి పూర్వ పాఠశాల విద్యార్థులను అభినందించినారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యన్ రవి, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ , రషియా,విద్యార్థులు నాగేంద్ర బాబు, గులాం హుస్సేన్, కర్నాటి సైదులు, సయ్యద్ వారి యొక్క మిత్రులు పాల్గొన్నారు

## రుణమాఫీ ఈ రైతులకు రానట్టేనా...?



పెన్ పహాడ్ జూలై 19 నిజం చెబుతాం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో మాఫీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే గురువారం లక్ష ఉన్న రైతులకు మాఫీ ప్రక్రియ ప్రారంభించింది కానీ చాలామంది రైతులు మండలంలో 50 నుండి 90 వేల మధ్య లోన్ తీసుకున్న వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వాట్సాప్ గ్రూపులలో చక్కర్లు కొడుతున్న లిస్టులో రైతుల పేర్లు కనిపించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మాకు రుణమాఫీ అవుతుందో లేదో అని సందిగ్ధంలో రైతులు ఆలోచన లో పడ్డారు. పెన్ పహాడ్ మండలంలోని 29 గ్రామపంచాయతీలలో వివిధ గ్రామాల్లో ఉన్న రైతులు 2020- 22 సంవత్సరముల తీసుకున్న రుణాలు చాలా మంది రైతుల పేర్లు వాట్సాప్ గ్రూపులలో చక్కర్లు కొడుతున్న లిస్టులలో పేర్లు లేకపోవడంతో ఎవరిని ఆశ్రయించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. రైతులు అసలు ఈ రైతులకు రుణమాఫీ వర్తిస్తుందా లేదా అనే విషయాన్ని ఏ అధికారి క్లారిటీ ఇవ్వడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ ఎక్కువ మంది లక్షకు లోపు మధ్యలో ఎక్కువగా రుణాలు తీసుకున్న వారే ఉన్నారని రైతులు పేర్కొన్నారు. రైతు సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయాలను పరిగణంలోకి ప్రభుత్వం పరిగణంలోకి తీసుకోలేదని విషయం స్పష్టంగా అర్థమవుతుంది. లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల రుణమాఫీ విధివిధానాలపై వ్యవసాయ అధికారులతో కానీ ప్రత్యేక అధికారులతో కానీ రైతులకు అవగాహన కల్పించకపోవడంతో రైతులు అయోమయంలో చర్చించుకుంటున్నారు. లక్షలోపు రుణం తీసుకున్న రైతులకు మొదటి విడతల పేర్లు రాకపోవడంతో రుణమాఫీ అసలు అవుతుందో లేదో అని క్లారిటీ లేక రైతుల్లో గందరగోళం నెలకొన్న విషయం స్పష్టంగా కనబడుతుంది. ఇప్పటికైనా లక్ష రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీపై ఉన్న నియమ నిబంధనలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులతో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని పలువురు విద్యావంతులు , రైతు సోదరులు రైతు సోదరీమణులు కోరుతున్నారు

## అభివృద్ధి బాటలో సుధా బ్యాంక్




ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్న సుధా బ్యాంకు లిలిలి

సాంకేతిక రంగంలో ముందంజలో సుధా బ్యాంక్లిలిలి

సూర్యాపేట జూలై 19 నిజం చెపుతాం న్యూస్ :

ఈరోజు స్థానిక త్రివేణి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సుధా బ్యాంక్ 25 వ ,వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది.

బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ,చైర్మన్ మీలా మహదేవ్ ,మాట్లాడుతూ వాటాదారుల ,ఖాతాదారుల సేవకై నిరంతరం సుధా బ్యాంక్ అంకితమై పనిచేస్తుందన్నారు. 25వ వార్షికానికి అద్భుతమైన పనితీరు కనబరిచి వాటాదారులకు 20% డివిడెండ్ ఇవ్వడం ఎంతో సంతోషపరిచిందన్నారు .ఈ సమావేశంలో 25వ వార్షిక నివేదికతో ,పాటు వివిధ పద్దులను సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందారు .రాబోయే నాలుగు నెలల్లో బ్యాంకు 25వ సంవత్సరం పూర్తి చేసుకుంటుంది ఆ సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు .బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ బ్యాంక్ వ్యవస్థాపన నుండి ఇప్పటివరకు ఎంతో నిబద్ధతతో నిర్వహణ ఎలా సాగుతుందో పటాదారులకు వివరించారు .ఈ సమావేశానికి వాటాదారులు పెద్ద ఎత్తున హాజరైనారు. బ్యాంకు వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల మాట్లాడుతూ మహిళలు కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి సెల్ఫోన్ ద్వారా తమ ఖాతాల్ని తేలిగ్గా నిర్వహించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు భువనగిరి భాస్కర్ ,శంకర్లాల్, కక్కిరేణి చంద్రశేఖర్ ,ఏపూరి శ్రవణ్ కుమార్, మీలా సందీప్, వెంపటి వెంకటరమణ పాల్గొన్నారు. సమావేశంలో వాటాదారులు గండూరి శంకర్, ఇరిగి కోటేశ్వరి, తోట శ్యాం ప్రసాద్, తదితరులు బ్యాంకు ఆ భివృద్ధిపై ,వాటాదారులకు మెరుగైన డివిడెంట్ ఇవ్వడం పై, వారి హర్షాన్ని తెలియజేశారు.

## ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం:- రాంరెడ్డి దామోదర్ రెడ్డి




రైతు రుణమాఫీ చరిత్రాత్మక ఘట్టం :- రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం :- కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట నియోజకవర్గంలో ని ఆత్మకూర్ ఎస్ మండలంలో పాతర్లపహాడ్ గ్రామంలో రైతులతో రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు అన్నారు.లిలిలి

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట్ జులై 19 నిజం చెపుతా%శీ% న్యూస్ :

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాలలో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్సు నందలాల్ పవర్ అన్నారు. నేటి మెడికల్ ఆఫీసర్లకు కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతి మెడికల్ ఆఫీసర్ ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి జ్వరము వచ్చిన వారిని గుర్తించి వెంటనే చికిత్స అందించాలన్నారు. వైద్యాధికారులు తమ పరిధిలోని వసతి గృహాల గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వెంటనే వారికి చికిత్స అందించాలన్నారు. తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలని, ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి పూల మొక్కలు, ఔషధ మొక్కలు పెంచాలన్నారు. జిల్లాలో సిజేరియన్ కాన్పుల యొక్క శాతము ఎక్కువగా ఉన్నదని, కావాలని ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ సెక్షన్లు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రుల యొక్క అనుమతులను రద్దు చేస్తామని, వైద్య ఆరోగ్యశాఖ వెంటనే అధిక సిజేరియన్ సెక్షన్ కాన్పులు నిర్వహిస్తున్న ఆసుపత్రులను గుర్తించుటకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించాలన్నారు.

ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి, చట్ట విరుద్ధ అబార్షన్ నిర్వహించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలను సమీక్షించి వైద్యాధికారులకు తగు సూచనలు ఆదేశాలు ఇచ్చినారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్చార్జి డి ఎమ్ హెచ్ డాక్టర్ డి చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ కోటి రత్నం డాక్టర్ నాజియా తబస్సుమ్ మీడియా అధికారి అంజయ్య గౌడ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం:- రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట జిల్లా 19 నిజం చెపుతా%శీ% న్యూస్ :

రైతు రుణమాఫీ చరిత్రాత్మక ఘట్టం :- రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం :- కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట నియోజకవర్గంలో ని ఆత్మకూర్ ఎస్ మండలంలో పాతర్లపహాడ్ గ్రామంలో రైతులతో రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ గారు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలిపారు.2014లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ధనిక రాష్టంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు.ధనిక రాష్ట్రాన్ని బిర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో వైఫల్యం చెందిన గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాక్కులు పేల్చడం,అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు.

ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని బిఆర్ఎస్,బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి,కాకి కృపాకర్ రెడ్డి,గోదాల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కుక్కల నివారణలో విఫలం

పెన్ పహాడ్ జూలై 19 నిజం చెబుతా:

ప్రభుత్వం కుక్కల నివారణకు అనేక పథకాలు ప్రకటించినప్పటికీ అవి విజయవంతంగా అమలు కావడం లేదు. రోడ్లపై పెరుగుతున్న కుక్కల సంఖ్య ప్రజలను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు కేవలం కాగితంపై మాత్రమే మిగిలిపోతున్నాయి. కుక్కల నివారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు సమర్థవంతంగా పనిచేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టుకున్న కుక్కలను సరైన వైద్య పరీక్షలు లేకుండా విడిచిపెట్టడం వల్ల సమస్య మరింతగా పెరిగింది. కుక్కల యజమానులపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. నిధులు కేటాయించినప్పటికీ అవి సరిగ్గా వినియోగం కాకపోవడం వల్ల ప్రజలు అసహనంతో ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే సత్వర చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

సూర్యాపేట్ జూలై 19 నిజం చెపుతా%శీ% న్యూస్:

గంజాయి నిర్మూలనలో పోలీసు, ఎక్సైజ్ శాఖలు జట్టుగా కలిసి పని చేయాలి – జిల్లా ఎస్పి.– డ్రగ్స్ తో సామాజిక భద్రతకు భంగం. ప్రజా సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. గంజాయి కేసుల్లో ఉన్న పాత నేరాస్తులపై నిఘా పెంచాలి.– డ్రగ్స్ నిర్మూలనలో పౌరులను, ఉద్యోగులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి.– మహిళ సంభంద, పోక్సో కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి.– కొత్త న్యాయ చట్టాలపై నైపుణ్యం సాధించాలి.–పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నందు అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ లిలిలిఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఎక్సైజ్ సూపింటెండెంట్ లక్ష్మా నాయక్, %ఇుూ% లు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాస రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎక్సైజ్ ఇనస్పెక్టర్ లు, %బా×% పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం డ్రగ్స్, గంజాయి చాలా ప్రధాన సమస్యగా ఉన్నది, దీని యొక్క మూలాలను తొలగించి నిర్మూలించడం ప్రధానమైనది అన్నారు. డ్రగ్స్ పౌరుల సమాజిక, ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రమాదకరమైనది, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం, గౌరవ %జవీ% గారు, డీజీపీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు అన్నారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో టీమ్ వర్క్ చేయాలి, గంజాయి పై సమాచారాన్ని, ఇంటలిజెన్స్ ను, నేరస్తుల సమాచారాన్ని ఇరు శాఖలు పరస్పరం చెరవేసుకుని గంజాయి నిర్మూలనకు పని చేయాలని కోరారు. మన జిల్లాలో ఇప్పటివరకు డ్రగ్స్ విషయంలో గంజాయి ఎక్కువ మొత్తంలో సీజ్ చేశాము, గంజాయి రవాణా చేసే వారిని, వినియోగించే వారిని, అమ్మకాలు చేసే వారిపై కేసు నమోదు చేయడం చేశాం అన్నారు. గంజాయి సంభంద కేసులో ఉన్న నిందితులు, నేరస్తులపై ఎక్కువగా నిఘా ఉంచాలి, పాత నెరస్తులపై, నిందితులపై షీట్స్ నమోదు చేయాలి, అలవాటుగా అదే నేరానికి పాల్పడితే %ాణ% యాక్ట్ నమోదు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెల మూడవ బుధవారం రోజున యాంటీ డ్రగ్స్ దేగా ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో పౌరులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, జాతీయ రహదారి 65 వెంట ఉన్న గ్రామాల ప్రజల్లో రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించాలి అన్నారు.

## నిబంధనల ప్రకారమే క్వారీ నడుస్తుంది

లోక యుక్త ఇన్వెస్ట్ గేషన్ అధికారి మత్యు కోషీ

మోతె , జూలై 19 ( నిజం చెపుతాం )



తప్పుడు పిర్యాదు లతో తప్పు దోవ పట్టంచ వద్దని తెలంగాణ రాష్ట్ర లోక యుక్త ఇన్వేస్ట్ గేషన్ అధికారి మాత్యూ కొషి అన్నారు శు క్రవారం మండల పరిధిలోని రాఘవ పురం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న క్వారి పై నడి గూడెం మండలం చాకిరాల గ్రామానికి చెందిన మాతంగి యేసు బాబు పలు మార్లు పిర్యాదు చేయడం తో విచారణ చేయడం జరుగుతుందన్నారు క్వారీ నిర్వహణలో ప్రభుత్వం కల్పించిన ప్రతి నియమ నిబంధనల ను పరిశీలించిన అనంతరం రికార్డులు అనుమతి పత్రాలు కాలుష్య నియంత్రణ పద్ధతులు మైనింగ్ లీజు గడువు భూమి పట్టా సర్వే నంబర్ లు క్వారీ చుట్టు ఉన్న రైతుల నుంచి వివరాలు సేకరించి వ్యవసాయం చేసి ప్రతి ఒక్కరి కి క్వారీ నుంచి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు బ్లాస్టింగ్ సమయం లో చుట్టు రైతుల భూములు రాళ్ళు పడుతున్నాయా అని అడిగారు క్వారీ లో ఎలాంటి అవకతవకలు జరగ లేదని ప్రభుత్వానికి కట్ట వలసిన ప్రతి టాక్సీ బకాయిలు లేకుండా చెల్లించడం జరుగుతుందని చెప్పారు తప్పులు జరిగే చోట కచ్చితంగా అడగాలని సూచించారు తపుడు పిర్యాదు లతో అధికారుల సమయం వృధా చేయవద్దని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో లోక యుక్త అధికారుల బృందం శివ ప్రసాద్ , రాం రెడ్డి , మైనింగ్ అధికారులు విజయ రామ రాజు , సర్వేర్ వెంకటేశ్వర్లు , లావణ్య , పొల్యూ షన్ బోర్డు అధికారులు శంకరన్ , తహసీల్దార్ సంగమిత్ర , డిప్యూటీ తహసీల్దార్ సూరయ్య , అర్ ఐ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ పోస్టామాస్టర్ కు ఘనంగా సన్మానం

గరిడేపల్లి జూలై 19 నిజం చెపుతాం న్యూస్ :



గరిడేపల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ లో గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సబ్ పోస్ట్ మాస్టర్ ధారావత్ చందులాల్ నాయక్ ను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు సీనియర్ ఏబిపిఎం చలిగంటి పుల్లారావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోస్టామాస్టర్లు, పిఏలు ప్రతాప్ సింగ్, ఖాజావలి, రాంరెడ్డి, సిరాజుద్దీన్ లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా చందులాల్ సబ్ పోస్ట్ మాస్టర్ గా మండలంలో సేవలు అందించారని తాను మృదు స్వభావి, సౌమ్యుడని కొంతకాలం ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ విధులను సక్రమంగా నిర్వహించే వారిని కొనియాడారు ఉద్యోగికి బదిలీలు సహజమని అన్నారు ఇక్కడి నుండి గుడిబండ సబ్ పోస్ట్ ఆఫీస్ కి బదిలీపై వెళ్తుండగా అక్కడ కూడా విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు వివిధ గ్రామాల బీపీఎంలు మాట్లాడుతూ తమకు విధుల పట్ల అంకిత భావాన్ని నేర్పించే వారిని అన్నారు వారు ఎక్కడ ఉద్యోగం చేసిన ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు అనంతరం శాలువాలు కప్పి, పూలదండలతో సన్మానించి బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో బిపిఎంలు చంద్రయ్య, తిరపయ్య, బలరాం, సంజీవ్, శ్రీయాంక ,రాంబాబు, తేజ్, రమ్య, అంజయ్య, ఏబీపీఎంలు శ్రీను నాయక్, సైదులు, వనజ, కవి శ్రీలేఖ, సంధ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## రైతుల రుణమాఫీని అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**- మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి.**



మహబూ బాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 19, (నిజం న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ని ఆగస్టు 15 వరకు ప్రకటించి అంతకుముందే లక్ష రూపాయల రుణమాఫీ ఈనెల 18వ తారీకునరైతుల ఖాతాల్లో జమ చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ రోజు . కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవటంలో ముందు వరుసలో ఉంటుందని, మాట ఇస్తే తప్పకుండా మడమ తిప్పం ఇది కాంగ్రెస్ నైజం, అని మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. రైతు పక్షపాతి అయిన రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయలు ఏకకాలంలో నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలోమహబూబాబాద్ శాసనసభ్యుడు మురళి నాయక్ రైతుల అందరి పక్షాన సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు వేదిక దగ్గర రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యకర్తలు నాయకులు పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారని విజయలక్ష్మి అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు .అని మరొకసారి నిరూపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నందుకు మేము చాలా గర్వపడుతా ఉన్నాం. ఈరోజు జై సోనియమ్మ ,జై రాహుల్ జై రేవంతన్న అంటూరైతులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు .చాలా ఆనందం వ్యక్తం చేశారు. రైతులందరి పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి తరపున సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్నాం అని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన విజయలక్ష్మి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉంది .ఈరోజు ప్రజలందరి క్షేమమే మన క్షేమంగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీలో అనునిత్యం కష్టపడ్డ కార్యకర్తలని కూడా గుర్తించాలని, పేద ప్రజలకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నా%శీ%. రైతు రుణమాఫీ ప్రకటించి అనుకున్న ప్రకారం అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము కోరుకున్న కోరికల లో ఇది చాలా ముఖ్యమైన కోరిక ,ఈరోజు రైతుల కోరిక తీరినందుకు మేము మరొకసారి ధన్యవాదాలుతెలియజేస్తున్నాంరైతులందరి పక్షాన.

## భారీ వర్షాల కారణంగా.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామగుండం జూలై 19, నిజం చెపుతాం.పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలో,భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ కాంత్ ఒక ప్రకటనలో కోరారు. ప్రధాన%శీ%గా.. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలు బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే పారిశుద్ధ్య వాహనానికి అందించాలని కోరారు. ఆహార పదార్థాలు బయట పడవేయడ%శీ% వల్ల పందులు, కుక్కలు , దోమలు, ఈగలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు.ఇంటి ఆవరణతో పాటు పరిసరాల్లో నీళ్ళు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎయిర్ కూలర్లు , టైర్లు , కొబ్బరి చిప్పలలో.. నిలువ ఉన్న నీటిని వె%శీ%టనే తొలగించాలని సూచించారు.కాచి వడబోసి చల్లార్చిన సురక్షిత నీటినే త్రాగాలని కోరారు.జ్వర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్ని, సంప్రదించాలని కోరారు.వర్షాకాలం దృష్ట్యా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కాలువల్లో పూడిక తొలగించి నీళ్ళు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకు%శీ%టున్నట్లు తెలిపారు.డివిజన్లలో చెత్త ఎప్పటికప్పుడు తొలగిస్తుండడంతో పాటు బ్లీచింగ్ , స్ప్రే యింగ్ , ఫాగింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. మురుగు నీటి గుంతలు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ మురుగు నీటి కుండీలు శిధిలమైన చోట మరమ్మత్తు చేయించి కొత్త మూతలు అమరుస్తున్నట్లు తెలిపారు.మూతలు లేని మురుగు నీటి కుండీలను గమనిస్తే నగర పాలక సంస్థ కార్యాలయంలో లేదా హెల్ప్ లైన్ ఫోన్ నెం : 9603666444 కు తెలపాలని కోరారు.

## బెస్ట్ బ్లడ్ డోనర్ %డ% మోటివేటర్- 2024 అవార్డు కు ఎంపికైన ములుగు జిల్లా వాసులు

వెంకటాపురం (నూగూరు) జులై/19 ఇంటర్నేషనల్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెస్ట్ బ్లడ్ డోనర్ %డ% మోటివేటర్- 2024 అవార్డు కు ములుగు జిల్లా కు చెందిన ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్ మరియు చేయూత స్వచంద సేవ సంస్థ అధ్యక్షులు చీడెం సాయి ప్రకాష్ ను ఎంపికచేసినట్టు ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలు గారు తెలియచేసినారు.ఇట్టి అవార్డు ను శనివారం 19.07.2024 రోజున హైదరాబాద్ లోని ముషీరాబాద్ వైశ్య హోటల్ ప్రాంగంగం లో ప్రముఖుల చేతుల మీదుగా అందుకోనున్నారు.




## సీతారాంపురం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు

**- వాగులు వంకలు దాటి మరి వైద్య సిబ్బంది సేవలు.**
**- నెలలు నిండిన గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు.**



వెంకటాపురం (నూగూరు) జులై/19 మండల కేంద్రం లోని ఈరోజు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎధిర సిబ్బంది సీతారాంపురం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్నా 67 మందిని పరీక్షించి అవసరమైన మందులు వారికీ అందించారు, ప్రస్తుతం గ్రామాల్లో జ్వరాలు లేవుఅని తెలిపారు, ప్రతి రోజు వేడి చేసిన శుద్ధి చేసిన నీరు మరియు వేడి వేడి ఆహార ఆహారంలు పై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ మరియు డి అండ్ హ్ ఓ సూచనల మేరకు కలిపాక గ్రామంలో ఈ డి డి సమీపంలోని ఇద్దరు గర్భిణీ స్త్రీలను సందర్శించి, వరదల వల్ల కలిగే పరిణామాలు మరియు ప్రమాదాల గురించి వారికి వివరించి, ఆరోగ్య సంస్థల దగ్గర లేదా బంధువుల ఇంట్లో సురక్షితంగా ఉండటానికి మహిళలు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య శ్రీ మరియూ. ఏ యన్ యం లు మొదలగు వారు ఉన్నారు.

# ఆకలితో హరిగోశ లు దేవుని కోడెలు







**- ఉంటానికి నిలువ నీడలేని కోడెలు...వాటికీ దిక్కెవరు...?**
**- వానలో తడిసిపోతున్న గడ్డివాము.**
**- ముగజీవులకు రక్షణ కల్పించలేకపోతున్న అధికారులు.**
**- సర్రైన సౌకర్యం లేక ఎండకు ఎండి వానకు తడుస్తున్న వైనం.**
**- అధికారులు వెంటనే స్పందిచి వాటికీ గోవుశాల కట్టివాలి కోరుతున్న భక్తులు.**

కురవి,నిజంచెపుతాం,జూలై,19:పవిత్రమైన పుణ్యక్షేత్రం కోర మీసాల స్వామి కురవి వీరభద్రుని దేవాలయం లోని దేవుని కోడెలు అంటే సాక్షాత్తు నందీశ్వరుడు అని భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కుతారు.గోవుమాత అంటే తల్లిలా పూజించుకుంటారు.,గోవుమాత రూపాంతరంలోని అణువణువునా త్రిమూర్తులను సకల దేవతలను తనలో చూసుకుంటూ పూజిస్తారని పెద్దలనమ్మకం,అమార్చుకన్న గోవుమాతను అప్పట్లో హిందువులు ఉదయాన్నే గోవులకు పూజ చేసి ఇలవేల్పుగా కొలుచుకునేవారు.గోవును పూజిస్తే సకల దేవతలను పూజించినట్టే అని హిందూ పురాణం లిఖితమై ఉన్నది.,అందుకు భిన్నంగా భక్తులు గోవుమాతకు పూజలు చేస్తారు.ప్రతి దేవాలయంలోని దేవుని కోడెలకు భక్తులు నిండు మనసుతో వాళ్ల కోరిన కోరిక్కేలను గోవుమాతలోని వున్నా దేవతలు తీరుస్తారని గట్టి నమ్మకంతో గోవుల చుట్టూ తిరిగి మొక్కుకున్న మొక్కలను చెల్లించుకుంటారు.అలాంటి గోమాతలు ఏక్కువగా వున్న కురవి మండల కేంద్రంలో వెలిసిన సాక్షాత్తు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలోని సన్నిధిలో ఉన్న గోవుల పరిస్థితి చూస్తే ఎవరికైనా మనసు చలించిపోతుంది.దేవుని కోడెలు లను చిన్నచూపు చూస్తాన్నారు.,అధికారులు వీరభద్ర స్వామి వాహనమైన నందీశ్వరుని రూపాంతరంలో ఉన్న దేవుని కోడెలకు సరైన సౌకర్యం కల్పించలేకపోవడం భక్తులు బాధాకరాన్ని కలిగిస్తుంది.నందీశ్వరుని రూపమైన కోడెలకు గోశాల లేకపోడం దురదృష్టకరం వాటిపై నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్న దేవాలయ అధికారులకు సిబ్బందులకు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారి పైన సరైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

### ఆకలి తో హరిగోశ పడుతున్న దేవుని కోడెలు...

తెలంగాణ రాష్ట్రంలో మహబూబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని అతి పురాతనమైన దేవస్థానం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ప్రతి ఏట గిరిజనులు లక్షల సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రి పురస్కరించుకొని భద్రకాళి వీరభద్ర స్వామి కళ్యాణవోత్సవానికి భక్తులు భారీ ఎత్తున హాజరై ఇంటి ఆడపడుచులు నియమా నిష్ఠాలతోనే జాగారాలు ఉంటూ మహాశివుడు మరో రూపం వీరభద్రుని ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించే వారు కోరిన కోరికలను దేవుని ఎదుట నెరవేర్చుకొని వెళ్తారు. అలాంటి పురాతనమైన దేవాలయంలో భక్తులు దేవదేవుని వాహనమైన నందీశ్వరుని రూపంలో ఉన్న గోమాతను భక్తులు భక్తిశ్రద్ధలతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి వారి కోరిన కోరికలు ను నెరవేర్చాలని కొలుస్తారు.అలాంటి దేవుని వాహనమైన నందీశ్వరుని రూపంలో ఉన్న దేవుని కోడెలకు ఆకలి తో హరిగోశ పడుతున్నాయి. ఇది చూసిన భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఉంటానికి నిలువ నీడలేని దేవుని కోడెలకు దిక్కెవరు...

వీరభద్ర స్వామి దేవాలయం అంటే తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారే ఉండరు ఆదాయం బాగానే ఉంటుంది.అలాగే దాతలు కూడా దేవాలయానికి ఎక్కువగానే కానుకలు సమర్పించుకొని దేవాలయ అభివృద్ధికి భక్తులు తోడ్పడుతుంటారు.అలాంటి దేవాలయంలో నీడ నిలవ లేకుండా దేవుని కోడెలకు ఉండడానికి సరైన వసలబాటు లేక ఎక్కడెక్కడో వాటిని కట్టేసి చిత్రంసలకు గురి చేస్తున్నారని గ్రామస్తులు భక్తులు బాగానే చర్చించుకుంటున్నారు.

### వానలో తడిసిపోతున్న దేవుని కోడెలు తినే మేత...

గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వీరభద్ర స్వామి దేవుని కోడెలుకు మేత వేసే గడ్డివాము వర్షానికి తడిసిపోయి పనికిరాకుండా నీళ్లపాలై గడ్డి మూగజీవాలకు తినడానికి వేసే మేత తడిసి ముద్దయిపోయి తినలేక అరగోషాలు పడుతున్నాయి.,దేవుని కోడెలు తినే మేత కి సరైన పట్ట కపక కోడెలు తినే మేతను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా అధికారులు సిబ్బందులు కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

### ముగజీవులకు రక్షణ కల్పించని అధికారులు...

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో సరైన ఇన్చార్జి లేక నోరులేని మూగజీవాలను అధికారులు సిబ్బందులు ఇష్టారాజ్యంగా వాటిని చిత్రహింసలు గురి చేస్తూ వాటికి సరైన మేతను అందించలేక ఎక్కడో వాటిని వదిలిపెట్టి చేతులు దులుపుకుంటున్నారు.పరమేశ్వరునికి వాహనమైన నందీశ్వరుని మరో రూపం గోమాత అని పురాణంలో గోవుని పూజిస్తే సాక్షాత్తు దేవతలను పూజించినట్లే అని పురాణంలో కథలు కథలుగా పెద్దవారు అటు పూజారులు భక్తులకు చెబుతూ ఉంటారు.,అలాంటి వీరభద్ర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులు దేవుని కోడెలను భక్తిశ్రద్ధలతో మొక్కుకొని తమ వారి మొక్కులను చెల్లించుకుంటారు.గోవులకు దేవస్థానంలో సరైన రక్షణ గాని లేదు ఉండడానికి నీడ నిలువ లేకుండా ఉండటం చూసి భక్తులు ఆశ్చర్యపోతున్నారు.

### సర్రైన సౌకర్యం లేక ఎండకు ఎండి వానకు తడుస్తున్న వైనం...

దాపరయుగంలో సాక్షాత్తు శ్రీకృష్ణ భగవాన్ గోవులను కాసేవాడు.గోవులు కాసినాడు కాబట్టే గోపాలుడని పేరు మోసినారు.దేవదేవుడైన శ్రీకృష్ణుడే వాటికి రక్షణ ఉంటూ భద్రత కల్పిస్తూ గోవులను కాసేవాడు అలా వాటిని ప్రేమగా చూసుకొని కాపాడుకునేవాడు. ఉన్న కాస్త గోవులకైన సరైన సౌకర్యం కల్పించాలని ప్రజలు, భక్త కోరుతున్నారు.వీరభద్ర స్వామి దేవాలయంలో గోవులపై బాధ్యత లేదని ఎక్కడో చెట్లకు నీళ్ల ట్యాంకులకు తాళ్లతో కట్టి వెళ్ళిపోడు జరుగుతుంది. ఆ దేవుని కోడెలు ఎండకు ఎండి వానకు తడుస్తూ మూగజీవాల నరకయాతన పడుతున్నాయి మండల ప్రజలు అనుకుంటున్నారు.

### అధికారులు వెంటనే స్పందిచి వాటికీ నీడని ఇవ్వులని కోరుతున్న భక్తులు...

వీరభద్ర స్వామి దేవాలయంలో ఉన్న దేవుని కోడెలకు అధికారులు వెంటనే స్పందించి గోశాల కట్టించి వాటికి సరైన భద్రతలో కల్పించి భక్తులు పూజించుకునే దేవుని కోడెలకు నీడ నిల్వను కల్పించాలని డోర్నకల్ ప్రజలు వీరభద్ర స్వామి భక్తులు వేడుకుంటున్నారు.

## మంచిర్యాల జిల్లాలో గంజాయి రవాణా మరియు అమ్మకం కేసులలో ఉన్న వారికీ కౌన్సిలింగ్

- తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోతే ఎంతటి వారైనా ఉపేక్షించే దిలేదు.. పీడీ యాక్ట్ తప్పదు డీసీపీ ఎ.భాస్కర్

రామగుండం జూలై 19, నిజం చెపుతాం.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని,యం.శ్రీనివాస్, ఐ.పి.యస్,(ఐ.జి.పి.) కమిషనర్ ఆఫ్ పోలీస్, రామగుండం ఆదేశాల ప్రకారము ఎగ్గడి భాస్కర్ డి.సి.పి, మంచిర్యాల, మంచిర్యాల జిల్లా లో గత మూడు సంవత్సరాల నుండి గంజాయి అక్రమ రవాణా మరియు అమ్మకం చేసినటువంటి వ్యక్తులను ఈ రోజు మంచిర్యాల డి.సి.పి, కార్యాలయము కి పిలిపించి వారి కుటుంబ సభ్యుల సమక్షములో.. కౌన్సిలింగ్ నిర్వహించి ఇక ముందు ఇలాంటి నేరాలు చేయకూడదని హెచ్చరించడం జరిగినది.మరియు ఇట్టి వ్యక్తులపై హిస్టరీ షీట్ నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా.. డిసిపి గారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము తీసుకుంటున్న చర్యలలో భాగంగా, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, గంజాయి కేసులలో ఉన్నటువంటి నేరస్తులపై నిరంతర నిఘా ఉంచి, మంచిర్యాల జిల్లా పరిధిలో గంజాయి అనేది పూర్తి స్థాయిలో నిర్మూలన చేయడంలో భాగంగా ప్రత్యేక నిఘాతో పాటు గతంలో ఎన్డీపీఎస్ కేసుల్లో ఉన్న నేరస్థుల కదలికలను గమనిస్తూ.. ప్రత్యేక బృందం ఎప్పుడు ఉంటుందన్నారు. ఒకవేళ ఎవరైనా తిరిగి తమ నేర ప్రవృత్తిని మార్చుకోక మరల ఇలాంటి నేరాలు చేసినచో వారి పై పి ఐ టి ఎన్డీ పీఎస్ పి.డి.యాక్టు కేసు నమోదు చేసి, జైలుకు



పంపడం జరుగుతుంది. సాధారణ పి.డి.యాక్టు లో ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుంది, కానీ పి ఐ టి ఎన్ డి పి ఎస్ పి.డి.యాక్టు లో రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా,అమ్మకాలు వినియోగం జరుగకుండా చూడాలని అధికారులను డీసీపీ గారు ఆదేశించడం జరిగినది. ఇట్టి కార్యక్రమము లో మంచిర్యాల, బెల్లపల్లి ఎసిపి లు శ్రీ ఆర్. ప్రకాష్, ఎ.రవికుమార్ మరియు సీఐలు యస్.ఐ.లు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు



రామగుండం జూలై 19, నిజం చెపుతా%శీ%.రామగుండము నియోజకవర్గం అంతర్గం మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని, అసంపూర్తిగా ఉన్న వంతెన పక్కన తాత్కాలికంగా నిర్మించబడిన రోడ్డు ఈ రోజు ఉదయం నుండి కురుస్తున్న వర్షానికి కొట్టుకు పోయి, 8మంది గ్రామస్థులు గాయాలపాలవడం జరిగింది.విషయం తెలుసుకున్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెంటనే స్పందించి వారి సతీమణి మనాలి ఠాకూర్ ని సంఘటన స్థలానికి పంపించడం జరిగింది.సంఘటన స్థలాన్ని పరిశీలించిన మనాలి ఠాకూర్ వెంటనే రోడ్డు పైకి నీటిప్రవాహం రాకుండా.. మట్టి మరియు కంకర వేయించడం జరిగింది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





వరంగల్ జూలై 19 నిజం న్యూస్ సంగెం మండలంలో ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీని నెరవేర్చినందుకు మండలంలో బైక్ ర్యాలీని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వంజార పెల్లి గ్రామం నుండి బైకు నడుపుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తో కలిసి అక్కడ నుండి బైక్ ర్యాలీ ప్రారంభించి సంగెం మండల పరిధిలోని వంజారపల్లి పలార్గూడ పోచమ్మ తండా బాలాజీ తండా బంద్రాయి నార్లవాయి నల్లబెల్లి నెల్లూరు రంగంపేట ఎల్గూరి స్టేషన్ తిమ్మాపూర్ సంగెం మండల కేంద్రం కు చేరుకొని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి తర్వాత కాట్రపల్లి కాపుల కనపర్తి వరకు బైకు సాగింది అనంతరం కాపుల కనపర్తి రైతు సేవ సహకార సంఘములు సందర్శించి రైతులకు అందుతున్న సేవా కార్యక్రమాలలో అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రేవూరు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం నేడు నిలబెట్టుకుని రైతు ప్రభుత్వంలో నిరూపించుకుందని అన్నారు. గురువారం 1 లక్ష రూపాయల వరకు రైతు రుణాలను 7 కోట్ల రూపాయలు మిగిలిన విడుదల చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. 7 నెలలో మన ప్రభుత్వ సంక్షేమానికి రూపాయలు 30 వేల కోట్లు ఖర్చు చేసిందని రైతు రుణమాఫీతో మరో 31 వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రజా పవిత్వానికి అండంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి కందగట్ల కళావతి నరహరి జనగం రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల రమేష్ రాజు శ్రీకర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ నెంబర్లు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి తాగుతూ.. పట్టుబడిన నలుగురు వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షములో కౌన్సిలింగ్ నిర్వహించిన డీసీపీ

**- మంచి నడవడికతో జీవనం సాగించాలి మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్**



రామగుండం జూలై 19, నిజం చెపుతాం. రామగుండం పోలీస్ కమీషనరేట్ లోని, మంచిర్యాల జిల్లా ను గంజాయి రహిత జిల్లా గా తీర్చి దిద్దుటకు యం. శ్రీనివాస్, ఐ.పి.యస్,(ఐ.జి.పి.) కమిషనర్ ఆప్ పోలీస్, రామగుండం ఆదేశాల మేరకు ఎగ్గడి భాస్కర్ డి.సి.పి, మంచిర్యాల మంచిర్యాల జిల్లా లో స్పెషల్ టీంను స్థాపించడం జరిగినది. ఇట్టి టీం జిల్లా వ్యాప్తంగా సంచరిస్తూ.. గంజాయి రవాణా మరియు అమ్మకంపై ప్రత్యేక నిఘా ఉంచి, నేరస్థుల ను పట్టుకొని గంజాయి రవాణా ను నిరోధించుటకు కృషి చేస్తుంది. దానిలో భాగంగా.. మందమర్రి లో గంజాయి తాగుతూ పట్టుబడిన నలుగురు యువకులలో ఒకరు ఐ.టి.ఐ.చదువు పూర్తి చేసుకొని సింగరేణి లో ఉద్యోగం చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నాడు,ఇంకొక వ్యక్తి ఐ.టి.ఐ., చదువుచున్నాడు, మిగతా ఇద్దరు యువకులు కూడా పెయింటింగ్ పని చేసుకుంటూ.. జీవిస్తున్నందున,వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షములో కౌన్సిలింగ్ నిర్వహించి అట్టి యువకులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించు చున్న డి-అడిక్షన్ సెంటర్ లో చికిత్స గురించి చేర్చడం జరిగినది. మంచిర్యాల జిల్లా ప్రజలకు,మంచిర్యాల జోన్ పోలీస్ వారి తరపున విన్నపం ఏమంటే మీ కుటుంబ సభ్యులలో గాని, బంధువులలో గాని, పరిచయస్తులలో గాని ఎవరైనా గంజాయికి అలవాటు పడినట్లు అనుమానము వస్తే పోలీస్ వారికి తెలుపండి, మీ పేర్లు గోప్యంగా ఉంచబడుతాయి. అట్టి వ్యక్తుల మీద కేసులు నమోదు చేయకుండా వారికి వైద్య పరంగా సహకారం అంధించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాడానికి పోలీస్ శాఖ తరుపున మా శాయశక్తుల ప్రయత్నిస్తాము అని డీసీపీ అన్నారు. యువత కూడా గమనించవలసిన విషయం ఏమంటే, తమ పై పోలీస్ కేసులు నమోదు అయితే, భవిష్యత్తు లో ఉద్యోగాలు రావు, ఎవరు పనిలో పెట్టుకోరు,బంధువులు దరి చేరనీయరు, ఆరోగ్యం పాడవుతుంది,తల్లి తండ్రి సంపాదించిన ఆస్తి మొత్తం చెడు వ్యసనాలకు ఖర్చు అవుతుంది. భవిష్యత్తు అంధకారం అవుతుంది. కావున ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, మంచి నడవడికతో జీవనం సాగించాలని డీసీపీ సూచించడమైనది. గంజాయి కి సంబంధించిన ఏదైనా ఉంటే సమాచారం అందించ వలసిన ఫోన్ నెంబర్లు 8712671111, 14446 (టోల్ ఫ్రీ - టీ జి ఏ ఎన్ బీ ) అందించవచ్చు అని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ రాధారపు శివకుమార్



వరంగల్ ప్రతినిధి జులై 19 నిజం న్యూస్ వరంగల్ తెలంగాణ ముఖ్యమంత్రి నుండి మంత్రాల వరకు ఎమ్మెల్యేల నుండి కార్యకర్తల వరకు కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నాయకులు ఏమీ చేశారని తెలంగాణ ఏమి అభివృద్ధి జరిగిందని తెలంగాణ వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు రాధారపు శివకుమార్ అన్నారు రైతు రుణమాఫీ తో రైతులను మోసం చేసినందుకు ఖరీఫ్ ప్రారంభమైన ఇన్ని రోజులైనా రైతులకు కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకు వరి ధాన్యానికి రైతులకు కనీసం మద్దతు ధరపై 500 బోనస్ ఇవ్వనందుకు ఈ సంబరాల అని అన్నారు. ముందు జరగబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందెందుకే ఈ రైతు రుణమాఫీ డ్రామా ఆడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు రైతు కూలీలు పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని రైతు రుణమాఫీ ఒకేసారి రెండు లక్షలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఫస్ట్ విడుదల లక్ష రూపాయల లోపు చేయడం ఏందని విమర్శించారు మీరు ఎన్నికల ముందు ఇచ్చిన ఆ గ్యారంటీలను చాచా తప్పకుండా ఇలాంటి కొరివీలు పెట్టకుండా అమలు చేసే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను రైతులను రైతు కూలీలను ఓట్లు అడగాలని లేని పక్షంలో తెలంగాణ ప్రజలు రైతులకు రైతు కూలీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి సరియైన బుద్ధి చెప్తారని అన్నారు .

## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి



**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 19, (నిజం న్యూస్)సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శులతో విస్తృత సమావేశం కుమ్మరి కుంట్ల నాగన్న అధ్యక్షతన శుక్రవారం నాడు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే బ్యాంకింగ్ ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ బొగ్గు గనులు స్టీల్ మిగతా వాటిని కూడా కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుంది. సామాన్య జనంపై కక్షగట్టినట్లుగా ప్రజలు వాడే ప్రతి వస్తువు ధరను పెంచుతుంది ఉప్పు పప్పు నూనెలు తదితర సరుకుల రిటైల్ ధరలన్నీ సుమారు 50 నుండి 60 శాతం పెంచింది విద్య వైద్య ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయి కూడాగృహ వినియోగ సిలిండర్ ధరలు 500 రూపాయల నుండి 1150 రూపాయల వరకు పెంచిన ఘనత బిజెపి ప్రభుత్వాది అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా గిరిజనులు ఉన్న మానుకోట జిల్లా ఇది అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. జిల్లాలో ఒక భారీ పరిశ్రమ లేదు విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది. విద్య వైద్యాన్ని మరింత అభివృద్ధి చేయాలి. గిరిజన యూనివర్సిటీ. వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయాలి. పోడు వ్యవసాయం చేస్తున్న రైతులందరికీ వెంటనే పట్టాలు ఇవ్వాలి. జిల్లా కేంద్రంలో రింగురోడ్డును ఏర్పాటు చేయాలి. ఇండస్ట్రియల్ పార్కు అండర్ డ్రైనేజీ మరొక రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వ ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజీలు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి బిజెపి మతోన్మాద విధానాల ను ఎండగట్టడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్. అల్లి శ్రీనివాస్ రెడ్డి. రావుల రాజు. చీపిరి యాకయ్య. హేమ నాయక్. గౌని వెంకన్న. చాగంటి భాగ్యమ్మ .తోట శ్రీనివాస్. యమగాని వెంకన్న ఎస్కే తాజ్జు. శాఖ కార్యదర్శులు ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావారాలపై పోలీస్ దాడులు

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 19,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మేరకు గుడుంబా తయారీని సమూలంగా నిర్మూలించాలని ఉదేశ్యంతో శుక్రవారం తెల్లవారుజామున నుండి దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు కఠిన శిక్షల పైన అవగాహన కల్పిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు సిబ్బంది. ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 273 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 187 కేజీలు, 5640 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 32 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్.ఐలు సిబ్బంది కలిపి 130 మంది పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు. నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**- ప్రజా పాలన సేవా కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.**



ఏటూరునాగారం(గోవిందరావుపేట)జూలై19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవా కేంద్ర ద్వారా డేటా సవరణ( కరెక్షన్ ) చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారుశుక్రవారం గోవిందరావు పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసి, ప్రజా పాలన దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోందని ఆన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 10026 దరఖాస్తులను గ్రామపంచాయితీల వారీగా డేటా తయారు చేసి గ్రామ పంచాయితిలలో ముందస్తు సమాచారం తెలిపి సంబంధిత గ్రామాల్లో ఒక రోజు సేవా కేంద్రం ఏర్పాటు లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సాజిదా బేగం, సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్, జూనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, ఆపరేటర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ శ్రీజ



ఏటూరునాగారం(వాజేడు)జూలై19 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:శుక్రవారం వాజేడు మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఏవైతే వరద ఉధృతి వల్ల ముంపుకు లేదా ప్రభావితమయ్యే టేకులగూడెం, గుమ్మడి దొడ్డి, వాజేడు నాగారం, పూసురు,బొమ్మన్నపల్లి గ్రామాలలో పర్యటించి వరదల నేపథ్యంలో శానిటేషన్, అత్యవసర వైద్య సేవలు, రీహాబిలిటేషన్ సెంటర్లు నిర్వహణ, రెస్క్యూ కిట్స్ లభ్యత, ఫ్యాగింగ్, దోమల నివారణ చర్యలు, మలేరియా కేసులు పై ప్రత్యేక దృష్టి వంటి వాటిపై మండల స్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహసిల్దార్, ఎం పి డి ఓ, ఎం పి ఓ తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజానికి కిషన్ సార్ స్ఫూర్తిదాయకం

**- టిడబ్ల్యూజేప రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 19, (నిజం న్యూస్)నేటి సమాజానికి గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్ హెడ్మాస్టర్, అంబేద్కర్ వాది గుగులోత్ కిషన్ నాయక్ స్ఫూర్తిదాయకమని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కిషన్ నాయక్ నివాస గృహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ నిస్వార్థంగా ప్రజల కోసం అంబేద్కర్ ఆలోచన విధానంతో దళిత గిరిజన బహుజన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి ఆలోచన విధానాలను నేటి యువత తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఉచిత అన్నదానంతో పాటు, వృద్ధులకు దుప్పట్లు, పేద పిల్లలకు పుస్తకాలు నోట్ బుక్కులు పెన్నులు అందించిన గొప్ప సేవకుడని ఆయన సేవలను అభినందించారు. ప్రజల కోసం పరితపించే సేవకులకు సేవ చేయడంలో రిటర్మెంట్లు ఉండవని, వెనుకబడిన వర్గాల కోసం సేవ చేయడానికి కిషన్ నాయక్ పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. భవిష్యత్తులో కిషన్ సార్ ఆలోచన విధానాలను తీసుకొని ముందుకు వెళ్తామన్నారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఏ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్, రాష్ట్ర నాయకులు భానోత్ బాలు నాయక్, గిరిజన సంఘం నాయకుడుహనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన రైతుల సంబరాలు

**- బాణసంచాలతో కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**- రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ**

**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం.**

మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 19 (నిజం చెపుతాం)శుక్రవారం రోజున సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటు 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శిధిలావస్థలో ఉన్న ఎస్సీ మరి గూడెం అంగన్వాడి భవనం



**- కొత్త అంగన్వాడి భవనం ఏర్పాటు చేయాలని కోరిన గ్రామ ప్రజలు.**

వెంకటాపురం( నూగూరు) జులై/19 మండల కేంద్రంలోని ఎస్సీ మర్రిగూడెం గ్రామంలో అంగన్వాడి భవనం చుట్టూ దట్టమైన చెట్లతో అడవిని తలపించేలా శిధిలావస్థలో ఉన్నది. ఈ భవనం పశువులకు, కుక్కలకు, పాములకు సైతం స్థావరంగా మారింది. గ్రామంలో అంగన్వాడి సదుపాయం లేక పసిపిల్లలు బాలింతలు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సరేనా అంగన్వాడి కేంద్రం లేక పిల్లలు బయట తిరగడం వల్ల రోడ్డు మీద వచ్చే వాహనాల వల్ల, గ్రామంలో తిరిగే వీధి కుక్కల వల్ల ఏ ప్రమాదం జరుగుద్దో అని వారి తల్లిదండ్రులు భయాందోళనకి గురవుతున్నారు. ఈ విషయమై ఐసిడిఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్ లకు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. పాడుబడిన అంగన్వాడి భవనాన్ని చూసి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇకనైనా గ్రామంలో క్రొత్త అంగన్వాడి భవనాన్ని ఏర్పాటు చేసి సరైన ఆటస్థలం, సదుపాయాలు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల శివ, మండల ఉపాధ్యక్షుడు కోగిల ఆనంద్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం





మహాదేవపూర్ (భూపాలపల్లి) జూలై 19 (నిజం చెబుతాం) మహదేవపూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మరియు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో "యాంటీ డ్రగ్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ చెడు వ్యసనాలకు వెళ్లకూడదని, అందులో భాగంగా మత్తుపదార్థాలైన గంజాయి, డ్రగ్స్, ఆల్కహాల్, సిగరెట్లు వంటి వాటికి దూరంగా ఉండాలని , ఎవరైనా గంజాయి సేవించమని మిమ్మల్ని ప్రోత్సహిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి "యాంటీ డ్రగ్స్ సోల్జర్" గా పని చేయాలని, విద్యార్థులందరూ మంచిగా చదువుకొని, బాగా కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని డిఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు, మహాదేవపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

**- ఎస్సై నాగేష్**



గూడూరు ప్రతినిధి జులై 19 (నిజం చెబుతాం)గూడూరు మండలంలోని గ్రామాలు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు చిన్న ఎల్లపురం, కారంపూడి తండా లలో గుడుంబా రైడ్స్ నిర్వహించడం జరిగింది. ఈ రైడ్సలో భాగంగా సుమారు 600 లీటర్ల జాగిరి వాష్ ను ధ్వంసం చేసి 20 లీటర్ల గుడంబాను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై నాగేష్ తెలిపారు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: వైరా ఏసీపీ



బోనకల్ జూలై 19 నిజం చెపుతా%శీ%ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

## పీ వి కాలనీ రోడ్డులో నిద్రామాను చెట్లను కాపాడాలి

**– మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డికి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**




జిల్లా ప్రతినిధి: జులై 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పీ వి కాలనీ రోడ్డులో మూఢనమ్మకాలకు నేలకొరుగుతున్న నిద్రామాను చెట్లను కాపాడాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు శు క్రవారం నాడు మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు కు సంబంధించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా 1978లో సింగరేణి యాజమాన్యం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పివి కాలనీ కూనవరం గేట్ వరకు ప్రధాన రహదారి కి ఇరువైపులా నిద్రమాను మొక్కలను నాటారని నేడు అవి వృక్షాలుగా పెరిగి పాదచారులకు నీడను ఇస్తున్నాయని ఈ రోడ్డులో ఆహ్లాదకర వాతావరణంతో పాటు కంటికి చక్కని అందాన్ని ఇస్తున్నాయని కానీ కొంతమంది గృహ యజమానులు మూఢనమ్మకాలతో సెంటిమెంట్ పేరుతో తమ ఇళ్లకు ఎదురుగా ఉన్న చెట్లను నేరుగా నరికితే ఇబ్బందులు ఎదురవుతాయని తెలివిగా కాండం వద్ద పై తొక్కను పెద్ద ఎత్తున చుట్టూ గాటును పెట్టడంతో కొద్ది రోజులకే అవి ఎండిపోతున్నాయన్నారు, చూడటానికి చెట్లు సహజ మరణానికి గురయ్యేలా చేస్తున్నారన్నారు, ఒక మొక్కను నాటి అది వృక్షంగా పెరగాలంటే కొన్ని తరాలు పడుతుందని, అది గమనించకుండా కొంతమంది మూర?త్వంతో చెట్లను పచ్చదనాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే ఆర్ అండ్ బి మరియు సింగరేణి పర్యావరణ విభాగం అధికారులు స్పందించేలా రెవెన్యూ శాఖ నుండి తగు ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మార్వోని విజ్ఞప్తి చేసినట్లు కర్నే బాబురావు తెలిపారు. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన గిరిజన క్రీడాకారునికి ఐటీడీఏ పీవో లక్ష ఆర్థిక సహాయం



భద్రాచలం జూలై 19 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే గిరిజన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలలో పాల్గొని, ఎన్నో బంగారు పతకాలను సాధించడమే కాకుండా, యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగే అంతర్జాతీయ పోటీలకు భారతదేశం తరుపున జూనియర్ విభాగంలో పవర్ లిఫ్టింగ్ పోటీలకు, ప్రాతినిధ్యం వహించడానికి ఎంపిక చేయటం జరిగింది.ప్రస్తుత ములుగు జిల్లా, వాజేడు మండలం, ఇప్పగూడెంకు చెందిన మోడెం వంశి పదవ తరగతి వరకే చదివి, 8 సంవత్సరాల క్రితం అనగా 2016 లో జామాయిల్ నర్సరీలో పనికి కుదరగా, అతనిలో ప్రతిభను గుర్తించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, అప్పటినుంచి పవర్ లిఫ్టింగ్ క్రీడలో ఓనమాలు నేర్పించి, అతన్ని ఈరోజు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా తర్ఫీ దు ఇప్పించారు. మాల్టా దేశంలో జరిగే పోటీలకు క్రీడాకారుడు వెళ్లాలంటే, ప్రతి అభ్యర్థి 2,10,000 రూపాయలు పవర్ లిఫ్టింగ్ ఇండియా అసోసియేషన్ వారికి చెల్లించవలసి ఉంటుంది. ఈ విషయం మన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ దృష్టికి రాగానే వెంటనే స్పందించి, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సమాచారం చేరవేయగా స్వయంగా అభ్యర్థిని మరియు అసోసియేషన్ సభ్యులను వెంటబెట్టుకొని ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆర్థిక సమస్యను వివరించడం జరిగింది.తక్షణమే స్పందించిన పీవో లక్ష రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. అలాగే మోడెం వంశీని అంతర్జాతీయ స్థాయి పోటీలలో భారతదేశం తరుపున బంగారు పతకం సాధించి,భద్రాచలంకు, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కు, ఐటీడీఏకు మంచి పేరు తీసుకురావాలని చెప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి( సిటీ స్టైల్ జిమ్ కోచ్), వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ట్రెజరర్ మహంతి వెంకటకృష్ణ జి ( నేషనల్ పవర్ లిఫ్టర్ ), జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభ నాయక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పసగడ రాజేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లోకలెక్టర్ ఎస్పీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



భద్రాచలం జులై 19 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న స్థానిక ఎమ్మెల్యే జారే,పోలవరం (ఆంధ్ర) ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు,మరియు జిల్లాఅధికారయంత్రాంగంబంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో విస్తరంగా కురుస్తున్న భారీవర్షాలతో గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్ట్ కు సామర్థ్యానికి మించి అధిక వరద వచ్చినందున గురువారం రాత్రి ప్రాజెక్ట్ తెగిపోయి దిగువన ఉన్న గ్రామాలకు ముంపు ప్రమాదం ఉన్నందున అలాగే ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో పలు గ్రామాలకు కూడా ప్రమాదంలో ఉండటంతో నష్ట నివారణ మరియు సహాయక చర్యలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు రెవెన్యూ అధికార యంత్రాంగంతో వరద ముంపు గ్రామాలను పరిశీలిస్తున్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులుజారె ఆదినారాయణఈ సందర్భంగా వారు జోరు వర్షంలో పెద్దవాగు కట్ట తెగిన ప్రదేశాన్ని అదేవిధంగా ముంపుకు గురైన ప్రాంతాలను తీవ్రమైన బురదలో నడుచుకుంటూ ప్రజలకు ధైర్యం చెబుతూ ప్రభుత్వం అన్ని విధాలగా అకాల వర్షాల వలన నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని, ధైర్యంగా ఉండాలని, వర్షాలు ఇంకా తగ్గ ముఖం పట్టకపోవడంతో సురక్షిత ప్రాంతాలను వదిలి రావద్దని, ఏ అవసరం ఉన్నా, తనకు కానీ సంబంధిత అధికారులకు అధికారులకుకానీతెలియజేయాలని సహాయకచర్యలుకొనసాగుతున్నాయని వర్షం ముప్పు ఇంకా తొలిగిపోలేదని అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగానికి సూచించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులుతదితరులుపాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర రైతులకు రుణమాఫి చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే పాయం



పినపాక 19జులై (నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పినపాక మండల రైతులతో కలిసి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం రైతు వేదికనందురైతులు,నాయకులు, అధికారులతో,వీడియో కన్ఫరెన్స్ ద్వారా భేటీ అయిన రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయంమాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమనికి కృషి చేస్తుందని గత ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రైతు రుణమాపీని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అని తెలంగాణ రాష్ట్ర రైతులకు రుణమాపీ చేస్తానని చెప్పి మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ రెండు లక్షలు రుణమాపీ చేసిన సందర్భంగా పినపాక నియోజకవర్గం రైతుల పక్షాన రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపినపినపాకనియోజకవర్గం శాసనసభ్యులుపాయంవెంకటేశ్వర్లుకార్యక్రమంలోరైతుసోదరులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## ఏరియా హాస్పిటల్ లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి, నర్సారెడ్డి



భద్రాచలం జూలై19 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏరియా హాస్పిటల్ లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న పనిచేస్తున్న 80 మంది కాంట్రాక్ట్ కార్మికులు శానిటేషన్, పేషంట్ కేర్ ,సెక్యూరిటీ, ఇతర అనేక డిపార్ట్మెంట్లో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు సూపర్నెంట్ స్థానిక ఎమ్మెల్యేకి విన్నవించిగా కాంట్రాక్టర్ తో మాట్లాడి ఈనెల 19 లోపు జీతాలు వేస్తారని తెలియజేసినారు కావున 20వ తేదీ వరకు చూసి 21 నుండి సమ్మెకు వెళతామని తెలియజేస్తున్నాము అనివార్య పరిస్థితుల్లో ఈ నెల 21వ తేదీ నుండి సమ్మెకు వెళు తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి తెలిపారు ఎన్ని ప్రభుత్వాలు మారిన కాంట్రాక్ట్ కార్మికుల వెతలు బాధలు తీరటం లేదని ఇచ్చే అరకొర వేతనాలు కూడా సకాలంలో ప్రతినెల ఇవ్వకపోవడం వల్ల అప్పులు కూడా పుట్టని దుస్థితి ఏర్పడిందని ఇటువంటి అనివార్య పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నామని కావున ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి ఏరియా హాస్పిటల్ బాధ్యులు రమాదేవి ,కృష్ణ, నరసింహారావు, గీత, మమత రమణమ్మ, రమేషు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఎక్సలెంట్ పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్ష కార్పొరేట్ స్థాయిలో శిక్షణ



జూలై 18 (నిజం చెపుతాం): వైరా భద్రాద్రి కొత్తగూడెం వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన నవోదయ ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల అయిందని జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ శు క్రవారంఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా 2024-25సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష శిక్షణ కోసం జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయిఎక్సలెంట్ పాఠశాలలో అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కవిద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తో తక్కువ సమయంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని,జూలై 18 నుండి తరగతులు ప్రారంభం అవుతాయని,ఈ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించిన వారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని జూలూరుపాడు పరిసర ప్రాంత విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మరిన్ని వివరాలకు పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ 9441700094, 9440296832 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## జూలూరుపాడు పోలీస్ వారి విజ్ఞప్తి భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



జులై 19 (నిజం చెపుతా న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఎస్సై బి రాణా ప్రతాప్ మాట్లాడుతూ ప్రజలకు,గ్రామ మాజీ సర్పంచులకు,ప్రజా ప్రతినిధులకు తెలియజేయునది ఏమనగా కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మరియు రాబోవు 3రోజుల వరకు భారీ నుండి అతి భారీ వర్షాల సూచనలు ఉన్నందున, చెరువులు,కుంటలు తెగే అవకాశం ఉన్నందున,మండల ప్రజలు లోతట్టు వరద ప్రభావిత ప్రాంతాలు,వాగులు,వైపు వెళ్ళకుండా తగు సూచనలు చేయాలని,ముఖ్యంగా వరద ప్రభావం వున్న గ్రామాలు మరియు వాగుల తీరంలో వున్న గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులకు, పశువులు,మేకల కాపరులకు, చేపల వేటకు వెళ్ళేవారికి,వర్ష సూచనలు,చెరువు కట్టలు తెగే ప్రమాదాల గురించి,విద్యుత్ ప్రమాదాల గురించి,పిడిగుల పట్ల సరైన అవగాహన కల్పిస్తూ,అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరూ ఇంటి నుండి బయటకు రాకూడదని వారికి సూచనలు చేస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని తెలియచేస్తూ,వరద సహాయ చర్యల కొరకై పోలీస్ వారికి సమాచారం తెలుప వలసిందిగా మనవి చేస్తున్నాను అని జూలూరుపాడు ఎస్సై బి రాణా ప్రతాప్ అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం.. కాంగ్రెస్ పార్టీకే సాధ్యం..

**– రైతు నేస్తం కాంగ్రెస్.. టిపిసిసి సభ్యులు నల్లపు**



చర్ల జూలై 19 (నిజం న్యూస్) ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రైతు నేస్తం కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ అన్నారు. ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా లక్ష రూపాయలు రైతు రుణమాఫీ కింద జమ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని అన్నారు చెప్పిన దానికంటే ముందే రుణమాఫీ చేయడం జరిగిందన్నారు చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందని తెలిపారు లో లక్ష కంటే పైన ఉన్న రుణాలు. ఆగస్టు 15. వ తేదీన రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు ఇచ్చిన మాట నిలబెట్టు కొన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో చీమలమర్రి మురళీకృష్ణ.గుండెపుడి భాస్కరరావు బండి వేణు రామకృష్ణ రమేష్ లోహిత్ బాలు ఆవుల పుల్లారావు వినోద్ ఈశ్వర్ వాసు సిరిపురం శివ సీమకుర్తి సాయి చరణ్ రైతు కమిటీ సభ్యులు రైతులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ఎస్సై మధు బాబు**

బోనకల్ జూలై 19 నిజం చెపుతాం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ సబ్ ఇన్స్ పెక్టర్ మధు బాబు కోరారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు చేపల వేటకు వాగులు, చెరువులు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ చేసేందుకు వాగులు, చెరువులు వద్దకు వెళ్లటాన్ని నిషేధించినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా వాగులు చెరువులు నదులు పొంగితే వెంటనే స్థానిక పోలీసులు గాని 100 గాని సమాచారం అందిస్తే తక్షణమే పోలీసు సిబ్బంది వస్తారని ఆయన తెలిపారు. అధేవిధం గా శిథిలావస్థకు చేరిన గృహాల్లో ప్రజలు ఎవరు ఉండొద్దన్నారు. వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉన్నట్లు ఆయన తెలిపారు. పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,జులై 19,(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం–వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో వి–కన్వెన్షన్ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రైతు అభిప్రాయాల సేకరణ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లతో కలిసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి మహెూత్సవ ఆహ్వానం



వేములవాడ,జులై 19,(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఆదివారం రోజున గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని. గురూజీ డాక్టర్ శ్రీ శ్రీశ్రీ దేవదాస్ స్వామి తెలిపారు. ఆదివారం రోజున ఉదయం నుండి సాయిబాబా కు పంచామృత అభిషేకాలు జరుగుతాయని మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి బాబా తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి లక్ష్మీపతి గౌడ్, కమలాకర్రెడ్డి, రామకృష్ణ గౌడ్, బొడ్డు రాములు, పూస శంకర్, కర్ణాకర్, గణేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, దెబ్బేటి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఫోక్రా జమాత్ అభివృద్ధికై మంత్రులకు వినతి పత్రం అందజేసిన ముస్లిం సోదరులు




వేములవాడ,జూలై 19,(నిజం చెపుతాం)కరీంనగర్ వి కన్వెన్షన్ హాల్లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీటింగ్ కు వెళ్లి మంత్రులు పొన్నం ప్రభాకర్ కి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డికి ఫోక్రా జమాత్ అభివృద్ధికై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఫోక్రా జమాత్ రాష్ట్ర అధ్యక్షులు సలీం భాయ్ ఉపాధ్యక్షులు చాంద్ పాషా రాష్ట్ర కోశాధికారి మహమ్మద్ హమీద్ సిరిసిల్ల .జిల్లా అధ్యక్షులు హైదర్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జానీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కాసిం యూత్ సభ్యులు అజ్గర్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



నిర్మల్ బ్యూరో జులై 19( నిజం చెబుతాం ప్రతినిధి) మనసు ప్రశాంతంగా ఉంటేనే జీవితానికి సార్థకత దక్కుతుందని అది కేవలం ఆధ్యాత్మికంతోనే సాధ్యమని పవర్ రామారావు పటేల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే వ్యాస పూర్ణిమ పవిత్రతకు శు భసూచకం అని ఆయన అన్నారు దీనిని గురు పూర్ణిమ గా పిలుస్తారని వేదలలో " గురుభ్యోనమః" గురువు యొక్క విశిష్టతను వివరించారు మొదటిరోజు విఘ్నేశ్వర పూజ, మంటపారాధన, అగ్ని ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహిస్తామని ఆలయ సిబ్బంది తెలిపారు

## రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి



### - రైతులను రాజులు చేయడానికే రైతు రుణమాఫీ.
### - మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.

మహేశ్వరం, జూలై 19 నిజం, న్యూస్ ప్రతినిధి:రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని, రైతులను రాజులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్ నగర్ పట్టణంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పిసిసి సభ్యులు దీప భాస్కర్ రెడ్డితో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దశలవారీగా నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బేర బాలన్న, నాయకులు నల్లంకి ధనరాజ్ గౌడ్, మహేందర్ యాదవ్, శంకర్ యాదవ్, ఇమ్రాన్ అలీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణ, నీలకంఠ నాగమణి, సంగీత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంతోష్, అలీ భాయ్, జంగారెడ్డి, శివప్రసాద్, జనార్ధన్, గంగం కిషోర్ కుమార్, నాగరాజు, నరసింహ గౌడ్, భాస్కర్, నగేష్, గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### – చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, జూలై 19 (నిజం న్యూస్) : ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాలకు గురైన పేదలకు సీఎం సహాయ నిధి పథకం అండగా నిలుస్తున్నదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా పొంది తమ అనారోగ్యాలను దూరం చేసుకోవచ్చునన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గానికి చెందిన 55 మందికి మంజూరైన 17 లక్షల 99 వేల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని, ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందుతోందన్నారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలందరూ సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సున్నపు వసంతం, శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, మల్లేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి



### - ఎమ్మెల్యే యాదయ్యకు వినతిపత్రం అందజేత

చేవెళ్ల, జూలై 19 (నిజం న్యూస్) ఆశ వర్కర్లకు 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని ఆ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నపూర్ణ, విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కాలే యాదయ్యను నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతంలోని గర్భిణులు, బాలింతలు, పేదలకు ఆరోగ్య భద్రత సేవలు అందిస్తున్నారని తెలిపారు. పారితోషికం కాకుండా ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు కల్పించాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపుగా 15 రోజుల పాటు ఆశా కార్యకర్తలు సమ్మె చేస్తే కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 18 వేల ఫిక్స్డ్ వేతనం ఇస్తామని ఎన్నోసార్లు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చేయాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మాట్లాడాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ధనలక్ష్మీ, సుగుణ, హేమలత, గీత, లావణ్య, బాలమణి, పద్మ నిర్మల, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుజిలీ మహంకాళి అమ్మవారి ఘట్టాల ఊరేగింపు...



గండిపేట్, జులై 19 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ శ్రీ బుజిలి మహంకాళి అమ్మవారి ఘట్టాల ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. శుక్రవారం డిఫెన్స్ కాలనీ, రాజీవ్ గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారి ఘట్టం ఊరేగింపు కొనసాగింది. ఈ క్రమంలో భాజపా నాయకులు జెన్న సుధాకర్ ఇంట్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఘట్టాల ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భోగి పరమేష్ కన్వీనర్ గురజాల అరవింద్, మధు, ఇంద్రసేనారెడ్డి, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.


## పాపిరెడ్డినగర్ కాలనీ సమస్యలపై పర్యటన



శేరిలింగంపల్లి, 19 జులై ( నిజాం చెపుతాం ):- సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలని కోరిన...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈరోజు లింగంపల్లి డివిజన్, పాపిరెడ్డినగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక డ్రైనేజీ పొంగిపోర్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక కాలనీ వాసులు తెలియజేయగా లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ , బీజేపీ శ్రేణులతో కలిసి పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ, చాలా వరకు పూర్తిగా పాడైపోయాయని , లైన్లు మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు, కాలనీ సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడగా వారు సత్వరమే పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు, వారు చేయలేని పక్షంలో తన సొంత నిధులతోనైనా పూర్తి చేయిస్తానని హామి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాజుశెట్టి, రమేష్, నరసింహ, నర్సింగ్ యాదవ్ , నీలకంఠ రెడ్డి, అజరత్, సిద్దు, రాజమణి ,మీనమ్మ, కృష్ణవేణి, జ్యోతి, మహేష్, శ్యామ్, స్వప్న, అంకమ్మ, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవి విరమణ వేడుకల్లో..శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి, 19 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ పదవి విరమణను పురస్కరించుకొని వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రధానోపాధ్యాయురాలు షమీమ్ గత 7 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో తన విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శివరాజ్ ని అభినందించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ప్రధానంగా ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకోని దాన్ని సాధించడం కోసం నిరంతరం కఠోరంగా శ్రమ చేయాలని వివరించారు. ప్రస్తుత సమాజంలో సామజిక మధ్యమాల ప్రభావం విద్యార్థుల పై, యువత పై విపరీతంగా ఉందని దాని బారినుంచి విద్యార్థులను బయటికి తీసువస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని దిశా నిర్దేశం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల కొరకు ఎంతో కృషి చేసారని, వారు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆయన ప్రార్దించారు. పాఠశాల అభివృద్ధికి మరియు వారితో ఉన్న మధుర జ్ఞాపకాలను, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కె ఎన్ రాములు, దివాకర్ రెడ్డి, నర్సింహా, మహేష్, సుభాష్, దివ్య, నిరూప, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఫాకల్టీ : ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్, ఎంఈఓ వెంకటయ్య, శ్రీనివాస రావు, పాండురంగ రెడ్డి, విష్ణు వందన, హిమ బిందు, శోభా రాణి, సుజాత, ఎస్ అశ్విన్, తదితర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ యజమాని నిర్లక్ష్యం..!

### క్వారీలో ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి.!
### 40 గంటలుగా క్వారీలోనే మృతదేహం..!
### - మూసివేసిన క్వారీని నిర్లక్ష్యంగా వదిలేస్తారా.?
### - మైనింగ్ నిబంధనలు పాటించని క్వారీ యజమాని.!
### - మృతుని కుటుంబ సభ్యులు,బంధువుల ధర్నా.!

– క్వారీ యజమాని రావాల్సిందే అంటూ నినాదాలు.!





పటాన్ చెరు జులై 19 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం లక్డారం గ్రామ పరిధిలోని ఓ క్రషర్ కు చెందిన క్వారీలో గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తో పాటు డ్రైవర్ పడిపోయిన ఘటన పాఠకులకు విధితమే.ఈ ఘటనలో మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ నర్సింలు (36)మృతి చెంది 40 గంటలు కావస్తున్నా క్వారీ యజమాని స్పందించకపోవడంతో మృతదేహాన్ని వెలికి తీసే ప్రయత్నాలు సాగలేవు. శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు మృతుని బంధువులు,గ్రామస్తులు లక్డారం గ్రామ రహదారి పై ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఘటనా స్థలానికి తన సిబ్బందితో చేరుకున్న పటాన్చెరు సీ.ఐ ప్రవీణ్ కుమార్ మృతుని బంధువులకు,గ్రామస్తులకు నచ్చజెప్పి ధర్నా విరమింప చేశారు.ఈ సందర్భంగా మృతుని బంధువులు మాట్లాడుతూ ఓ వ్యక్తి క్వారీ లోయలో పడి సుమారు రెండు రోజులు గడుస్తున్నా మృతదేహాన్ని వెలికి తీసే ప్రయత్నం చేయకపోవడం దారుణమని అన్నారు.ఘటనా స్థలం వద్దకు క్వారీ యజమాని రాకపోవడం ఏంటని ప్రశ్నించారు.మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారని వారి కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తంచేశారు.మృతుని కుటుంబానికి క్వారీ యజమాని నష్టపరిహారం ప్రకటించే వరకు మృతదేహాన్ని తరలించేది లేదని వారు డిమాండ్ చేశారు.క్వారీ యజమాని నిర్లక్ష్యం.!మైనింగ్ నిబంధనలను తుంగలో తొక్కిన వైనం.!ప్రమాదానికి కారణమైన క్వారీ గత సంవత్సరం కిందటి వరకు హైదరాబాద్ రాక్ సాండ్ క్రషర్ యాజమాన్యం నిర్వహిస్తుండేది.అయితే ఈ క్వారీ శ్రీనివాసరావు అనే మైనింగ్ వ్యాపారి పేర ఉంది దీనిని హైదరాబాద్ రాక్ సాండ్ యాజమాన్యం లీజుకు తీసుకొని వ్యాపారం నిర్వహించుకున్నట్లు తెలుస్తుంది.కాగా గత సంవత్సరం ఈ క్వారీ లీజు గడువు ముగియగానే క్వారీని ప్రభుత్వానికి సరేండర్ చేసినట్లు హైదరాబాద్ రాక్ సాండ్ యాజమాన్యం అంటుంది.అయితే క్వారీ లో మైనింగ్ నిలిపివేస్తే దానిని ఓ.బి మట్టితో పూడ్చివేయాల్సి ఉంటుంది. అనంతరం మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో పంచనామా చేయించి చుట్టూ ఫెన్సింగ్ వేసి ఎవరిని అటువైపుగా వెళ్ళనీయకుండా కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇవి క్వారీ నిర్వహణ ముగిసిన తర్వాత మైనింగ్ శాఖ నిబంధనలు కానీ ఇక్కడ హైదరాబాద్ రాక్ సాండ్ యాజమాన్యం ఇలాంటి నిబంధనలను పాటించలేదని స్పష్టంగా అర్థమవుతుంది. సంవత్సరం నుండి ఈ క్వారీలో మైనింగ్ నిలిపివేస్తే మరి ట్రాక్టర్ అటువైపు ఎందుకు వెళ్లినట్లు.?ఈ సంవత్సర కాలంలో మైనింగ్ అధికారులు తమకు స్వాధీనమైన క్వారీ పరిస్థితిని పరిశీలించరా.? ఈ రకంగా లక్డారం గ్రామ పరిధిలోని క్రషర్ల వద్ద ఎన్నో భారీ నుండి అతి భారీ క్వారీలు నిర్లక్ష్యంగా వదిలివేయబడి ఉన్నాయి. ఈ క్వారీల యాజమాన్యాలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత ఉంది.బాబోయ్..ఇది క్వారీ నా.!కాగా ట్రాక్టర్ బోల్తా పడిన క్వారీ మామూలు లోతు లేదు అతి భారీ క్వారీ ఇది.సుమారు 350 నుండి 400 ఫీట్ల వరకు లోతు ఉంటుంది.ఇందులో ట్రాక్టర్ తో పాటు పడిపోయిన డ్రైవర్ మృతదేహం కనిపెట్టడం గజఈతగాళ్లతో కాలేదు.అంటే పరిస్థితి ఇట్టే అర్థమవుతుంది.చివరకు ప్రయత్నించగా క్వారీలోని నీటి అడుగుభాగాన సుమారు 35 ఫీట్ల నీళ్లలో ట్రాక్టర్ కింద డ్రైవర్ కాలు కనిపించిందని గజఈతగాళ్లు తెలుపుతున్నారు.అయితే ట్రాక్టర్ ను తీసే వరకు మృతదేహం బయటకు రాదు.ట్రాక్టర్ తీయాలంటే భారీ క్రేన్ రప్పించాల్సిందే. అయితే ఇక్కడి పరిస్థితి తెలుసుకున్న పటాన్ చెరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసే ప్రయత్నాలు చేయాలని సూచించారు.ఇది ఇక్కడి క్వారీలోని పరిస్థితి ఇక మృతదేహాన్ని బయటకి ఎప్పుడు,ఎలా తీస్తారో వేచి చూడాల్సిందే.!

## రాహుల్ గాంధీ వాగ్దానాన్ని అమలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### రైతుల పక్షాన కొలుకులపల్లిలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే..




మాడ్గుల జూలై (నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని రైతన్నల పక్షపాతి పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించి అమలు చేస్తున్న ఘనత రేవంత్ కి దక్కిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మాడుగుల మండలంలోని కొలుకులపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మదర్ డైరీ మాడుగుల మండల చైర్మన్ బొజ్జ సాయి రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక నిపుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పినప్పటికీ .ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు వస్తాయని తెలిసినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ చేసి చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచారని అన్నారు. తెలంగాణ విచ్చే విషయంలో ఆనాడు పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయం తీసుకొని తెలంగాణ ఇచ్చారని గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం అని రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యతగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన అన్నారు.అందులో భాగంగా మొదటి విడతగా 7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి పంద్రా ఆగస్టులో రూ.2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాడుగుల మండలంలోని ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పార్టీల కతీతంగా రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటి.. రోడ్డు మరమ్మతులు చేపట్టాడు..



చేవెళ్ల, జూలై 19 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ ముందు జాతీయ రహదారి పెద్ద పెద్ద గుంతలై, చెరువును తలపించేలా ఆ గుంతలలో వర్షపు నీరు చేరడంతో అటువైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న, ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని పలువురు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుపోయినా, సమస్య పరిష్కారం కావడం లేదని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈమధ్య పలు వార్త దినపత్రికలలో కథనాలు వెలువడ్డాయి. దీంతో చేవెళ్ల వాస్తవ్యులు, బీఆర్ఎస్ నాయకులు దండు సత్యం ట్రాఫిక్ పోలీసుల సహకారం తీసుకుని తన సొంత డబ్బులతో ఆ రోడ్డుపై కంకర మట్టి తెప్పించి ట్రాక్టర్ సహాయంతో చదును చేయించారు. ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా మానవత్వం చాటి రోడ్డు మరమ్మతులు చేయించిన దండు సత్యం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు వారి కృషిని లోలోపల అభినందిస్తున్నారు.

## ఏడీఎంఎస్ ఈ బైక్స్ ఎలక్ట్రికల్ వేకిల్స్ బుకింగ్ ఆఫీస్ ప్రారంభం



మహేశ్వరం, జూలై 19 నిజం, న్యూస్ ప్రతినిధి: శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో ఏ డి ఎం ఎస్ ఈ బైక్స్ ఎలక్ట్రికల్ వెహికల్స్ వారహి జనతా టీమ్ బుకింగ్ ఆఫీస్ ను ముఖ్య అతిథి గా మహేశ్వరం పిఏసిఎస్ డైరెక్టర్ పోల్కం బాలయ్య, ఈ బైక్స్ షోరూంను ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు ఒగ్గు లింగం తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎం ఎస్ ఈ బైక్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల అచ్యుమెంట్ మహిళ అధికారి విజయలక్ష్మి, సీలింగ్ అచ్యుమెంట్ మంజుల, కల్పన మహేశ్వరం ఏజెంట్ కుమ్మరి నరసింహ, టీమ్ సభ్యులు వెంకటేష్, పాండు నాయక్, మహేశ్వరం గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు మాడుగుల రాజు, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు పులియ నాయక్, శ్రీను నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 70933 77920, 9705742706 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించగలరనీ వారు తెలిపారు.

## గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి హుండీ లెక్కింపు.



### - మూడు, నాలుగో పూజకు వచ్చిన హుండీ లెక్కింపులో 3,91,205/- రూపాయలు..

గండిపేట్, జూలై 19 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. అమ్మవారికి మూడు, నాలుగవ పూజకు వచ్చిన భక్తులు హుండీలో వేసిన డబ్బులు 3,91,205 /- రూపాయలు వచ్చాయని దేవదాయ శాఖ ఈవో శ్రీనివాస్ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేష్ కుమార్ తెలిపారు. అయితే గత శుక్రవారం హుండీ లెక్కింపులో 2,91,940 రూపాయల రాగా, మొత్తము కలిపి 6,83,145 రూపాయలు ఇప్పటివరకు హుండీ ద్వారా వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపులో చంటిబాబు, శ్రీకాంత్, గోల్కొండ జగదాంబ మహంకాళి టెంపుల్ ప్రొఫెషనల్ వర్కర్స్ సంఘం అధ్యక్షులు సాయిబాబా చారి, సురేష్ చారి, నరేష్, కార్తీక్ మహేందర్ రెడ్డి, రాకేష్ తో పాటు తదితరులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జులై 19(నిజం చెపుతాం )నారాయణఖేడ్ నియోజకవర్గంమండలంలోని బురుగుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి కార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులు ఎడ్ల బాండ్లతో నిర్వహించిన ర్యాలీ లో శాసన సభ్యులు పాల్గొన్నారు అనంతరం గ్రామ రైతులు మరియు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో అన్నదాత కి మంచి రోజులు వచ్చాయని అన్నారు... వరంగల్ సభలో లోకసభ పక్ష నేత లి రాహుల్ గాంధీలి రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి 6 గ్యారంటీల్లో ఒక్కటైన రుణమాఫీ ని లక్ష రూపాయల మాఫీతో మొదలు పెట్టారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ ని చేసి రైతుల భారాన్ని తగ్గిస్తామని అన్నారు ..కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ , సంగమేశ్వర్ సెట్ , రాజేందర్ గౌడ్ , సంతోష్ ,పెరుమాళ్ గౌడ్ , ఎంపీటీసీ రాజు , గోవింద రావు, సాయి రెడ్డి , నరేష్ , మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్ , అనంత్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

## మేనూర్ లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానించిన : గోవింద్



( నిజం న్యూస్ జూలై 19 ఆకాష్ జుక్కల్ ) కామారెడ్డి జిల్లా : మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మేనూర్ నుండి బదిలీపై వెళ్లిన అంజయ్య , భూమయ్య , మరోతి , తులసి రాం , రాజు , శ్రీనివాస్ సహోపాధ్యాయులకు శుక్రవారం రోజున వై.గోవింద్ పూలమాల వేసి , శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ వీరి సేవలు మరవలేవని , ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధన తోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ , సాయిలు , సంజు , మేనూర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు , ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన






నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 18 ( నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో ఉన్న ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు షీ టీం పోలీసులు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బల రాజు, సమీనా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహాలను ప్రోత్సహించరాదన్నారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులను కోరారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాగాయత్ లో పర్మిషన్ లేని షెడ్డు కూల్చివేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 19,( నిజం న్యూస్)ఉప్పల్ హెచ్ఎండిఏఅవుట్ బాగాయత్ జిహెచ్ఎంసి పర్మిషన్ లేకుండా వేసిన షెడ్డును జిహెచ్ఎంసి అధికారులు కూల్చి వేశారు, ఇకముందు కూడా ఉప్పల్ బాగా ఎత్తులో అనార్థ రైసుడ్ షెడ్లను కూల్చివేస్తామని హెచ్చరించారు,

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం.**

కల్వకుర్తి వెల్దండ జులై 19 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఫౌండేషన్ ముఖ్య అతిథి సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరంఈరోజు అనగా తేది జూలై 19 నుండి 27 వరకు (తొమ్మిది రోజుల పాటు) కొనసాగుతుంది అని నియోజకవర్గ ప్రాంత ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని,ఈ కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు కూడా సర్జరీ చేయడం జరుగుతుంది అని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రాంత పేద ప్రజలకోసం ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రలయ వారిని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది,ప్రతి నిరుపేద కుటుంబానికి ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సంద్భర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి తో పాటు,ఎగ్జిక్యూటివ్ మెంబర్ వర ప్రసాద్ రెడ్డి ,శంకర నేత్రాలయా మెంబర్ అరుణ్ కుమార్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు,వెంకటరెడ్డి,నరేందర్ గౌడ్,ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య,రమేష్ నాయక్,కొండల్ యాదవ్,అభినవ్ రెడ్డి,యూసఫ్ బాబా,శ్రీపతి,శేఖర్,తిరుపతి పుల్లారెడ్డి,కొండల్ రెడ్డి,మల్లేష్, హస్సన్,విజయ్,శ్రీను,శివ నాగిళ్ల,శివ కాకి,మల్లేష్ నాయక్,శ్రీను,రఘు, అ ల ా ్ల జీ , ల క ్ష్మ ణ ్ , త ్ ం ్ ు ణ ్ స్వామి,రాహుల్,మహేష్,కళ్యాణ్,భాస్కర్ లతో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



కల్వకుర్తి తలకొండపల్లి జులై 19 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- రైతుల రుణమాఫీపై మాట ఇచ్చాం ఇపుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి,గట్టిఇప్పల పల్లి, చౌదర్ పల్లి గ్రామపంచాయతీ లలో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదీలోపే సంపూర్ణంగా రుణమాఫీ చేశారని అన్నారు, రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదని, వి మ ు ర్శి ం చా ర ు , ఈ కా ర ్య క్ర మ ం లో రైతులు,మాజీప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది జులై 19(నిజం చెపుతాం ) కంగ్టి మండలంలోని కంగ్టి గ్రామ రైతు వేదిక లో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డికార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులతో కలిసి పులమొక్క ని శాసన సభ్యులు నాటారు అనంతరం గ్రామ రైతులు మరియు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో అన్నదాత కి మంజి రోజులు వచ్చాయని అన్నారు... వరంగల్ సభలో గౌరవ లోకసభ పక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి 6 గ్యారంటీల్లో ఒక్కటైన రుణమాఫీ ని లక్ష రూపాయల మాఫీతో మొదలు పెట్టారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ ని చేసి రైతుల భారాన్ని తగ్గిస్తామని అన్నారు ..కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు షాదుల్ ఏ డి అగ్రికల్చర్ ,ఏ ఓ ఎంపీడీఓ. మాజీ జడ్పీటీసీ సర్దార్ , మాజీ ఎంపీపీ దానం నాగన్న , మాజీ మండల అధ్యక్షులు బాసి రెడ్డి.మాజీ బొర్గి సర్పంచ్ బాబు పటేల్ , ప్రకాష్ రాథోడ్ , మాజీ సర్పంచ్ తుర్కవడగమ మరియమ్మ , సర్పంచ్ లక్ష్మీ , నాయకులు పరుశురాం , మాజీ ఎంపీటీసీ లు మనోహర్ పాటిల్ , చంద్రశేఖర్ మండల మరియు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం చిత్రపటానికి క్షిరాభిషేకం చేసిన : జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**- ఘనంగా రైతు రుణమాఫీ ఉత్సహాలు**

**- ఉత్సహాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు**

( నిజం న్యూస్ జూలై 19 ఆకాష్ జుక్కల్ ) కామారెడ్డి జిల్లా : రైతుల రుణమాఫీపై మాట ఇచ్చాం ఇపుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం మద్నూర్ మండలంలోని రైతు వేదిక లో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కకాంతారావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదీలోపే సంపూర్ణంగా రుణమాఫీ చేశారని అన్నారు, రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదని, విమర్శించారు.బ్యాంకులో పంట రుణం తీసుకున్న ప్రతీ రైతుకూ మాఫీ చేస్తామని జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు అన్నారు. రుణ మాఫీకి పట్టాదారు పాసుపుస్తకమే ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. రైతు కుటుంబాన్ని గుర్తించటానికి మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటున్నామని, రేషన్‌కార్డు లేని వారికి కూడా రుణమాఫీ జరుగుతుందని తేల్చిచెప్పారు. రేషన్‌కార్డు తప్పనిసరని ప్రచారం చేస్తున్న కొంతమంది దొంగలు చెప్పే దొంగ మాటలను రైతులు నమ్మొద్దంటూ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని, రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మటిస్తే శిలాశాసనమే అని అన్నారు.

## రైతు రుణమాఫీ పేరుతో విజృంభిస్తున్న సైబర్ నేరగల పట్ల ప్రజలు జాగ్రత్త వహించలి



**- సైబర్ నేరానికి గురైతే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి.**

నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి సిద్ధిక్ జులై 19 (నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పై సైబర్ నేరగాలు ఈ పథకం ద్వారా ప్రజలను దోచుకునే విధానాన్ని ఎంచుకున్నారు.రైతుల రుణమాఫీ పేరుతో వచ్చే ఫేక్ లింకులను, మెసేజ్, అప్ పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి. మీ ఒక అకౌంట్ నెంబర్ ఓటిపి ఎవరికీ చెప్పకండి. అని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ .గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ (ఐపీఎస్ ). సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో రుణమాఫీ పేరుతో వచ్చే లింక్స్, ఫోన్స్ పట్ల జాగ్రత్త వహించండి. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ యొక్క వ్యక్తిగత వివరాలు,ఓటిపి చెప్పకండి.సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

## కాంగ్రెస్ మాట ఇస్తే కన్నతల్లి మాట ఇచ్చినట్లే - కే.ఎన్.ఆర్. యూవసేన విజయ్ రాథోడ్



కల్వకుర్తి ఆమనగల్ మండలం ప్రతినిధి సిద్ధిక్ జూలై 19 (నిజం చెపుతాం ):అమనగల్ మండలం పరిధిలోని మేడిగడ్డ తండా గ్రామంలో ప్రజలు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి చిత్రపటాలకు విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కన్నతల్లి మాట ఇచ్చినట్లే,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిందని కసిరెడ్డి నారాయణ రెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు, శుక్రవారం అమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గుడితండా లో కె.ఎన్.ఆర్ యూవసేన విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా గిరిజన రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చిత్రపటలకు పాలాభిషేకం నిర్వహించారు,ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలన్నీ అమలుపరుస్తుందని అన్నారు,నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి రుణమాఫీ చేశాడని నేడు రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వం అని నిరూపించారన్నారు.

## ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 19 (నిజం చెపుతాం న్యూస్)బీర్కూర్ మండల , ఎంపీడీవో నీ కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది గత కొన్ని రోజుల గా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో మురికి కాలువలు శుభ్రం గా లేకపోవడం వల్ల అలాగే బహిరంగ ప్రాంతాల్లో, నీళ్లు నిలవ ఉండడం, చెత్త చెదారం ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంది కనుక గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు డెంగ్యూ, మలేరియా అలాంటి వ్యాది లా బారిన పడుతున్నారు దోమల నివారణకు చర్యలు కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజల ఆరోగ్య దృష్ట్యా మండలం లో అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీల్లో మురికి కాలువల్లో నీళ్లు నిలువకుండా మురికి కాలువలు శుభ్రం చేసి చేత్త తీసివేసి దోమల నివారణకు దోమల మందు పిచికారి చేసి, బ్లీచింగ్ పౌడర్ వేయించాలని ఎంపీడీవో ని కోరాడ%శీ% జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల. సాయి కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి లు, బొంతలా శ్రీనివాస్, మల్లెలా యోగేష్ బిజెపి సీనియర్ నాయకులు, లింగపురం రవి, బీర్ గోండ, హన్మా%శీ%డ్లు, బస్వరాజ్, శంకర్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు అమనగల్లు,మేడిగడ్డ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పర్యటన



కల్వకుర్తి నియోజకవర్గం జులై 19 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రేపు అనగా శనివారం ఉదయం 11 గంటలకు అమనగల్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీ గా బయలుదేరి కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అక్కడి నుంచి మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ లో వనమహోత్సం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరుకానున్నారు,కావున కార్యక్రమానికి మండల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభినులు,పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.